వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 07, ఫిబ్రవరి 2026 16 పేజీలు



## మున్సిపల్ ఎన్నికలవేల అప్రమత్తంగా ఉండాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వర్ధన్నపేట ఫిబ్రవరి 6 ప్రభాత వార్త**

మున్సిపల్ ఎన్నికల వేల పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట రైతు వేదికలో నిర్వహించిన శిక్షణ

16లో...






# ప్రభుత్వ స్థలం అమ్మడానికి, కొనడానికి.. మీరు ఎవరు?

2 లో..

**2011 లో నిల్వ నీడ కోసం వెలసిన గడుసెలు**

**వెంచర్ కు అడ్డుగా ఉన్నాయని తొలగిస్తున్న రియల్టర్..**

**రియల్టర్ అంగబలం, ఆర్థిక బలంతో తొలగింపు..**

**దాదాపు 800 గజలు ప్రభుత్వ స్థలం కొనుగోలు..**

**గుడిసెలకు లక్షలు ఇచ్చి కోట్లకు ప్లాన్ చేసిన రియల్టర్..**

**లక్షలు కావాలా 50గజల స్థలం కావాలా అంటూ హుకూం..**

వరంగల్ సిటి, ప్రభాతవార్త : ప్రభుత్వ స్థలం సాధించడానికి 2011సంవత్సరంలో మొదలైన పోరాటం నేడు అడియాశలు గానే మిగిలిపోయాయి. రాత్రి, పగలు అంటూ తేడా లేకుండా ప్రాణాలతో చెలగాటం ఆడి పోరాటాలు చేసి సాధించుకున్న గుడిసెల కళను నీరు గారిస్తున్నారు. అంగబలం ఆర్థిక బలంతో 15 సంవత్సరాల ఇళ్లను నేలమట్టం చేశారు.శతాబ్దపు కాలం నాటి పూర్వపు కోట కట్టను చదును చేసి నిల్వ నీడకోసం గుడిసెలు వేసుకున్న పేదలపై పెద్దల కన్ను పడింది. గుడిసెల నిర్మాణ కోసం పేదలకు అండగా నిలబడ్డా వ్యక్తి వెంచర్ యజమానికి తోడై నిలువునా ముంచాడు. ఏ దిక్కు ముక్క లేని పేదలు ఉన్న గుడిసెలకు బేరం పెట్టి చేతులు దులుపుకున్నారు. కొందరు ఎటు పోలేని పరిస్థితులు, ఏ దిక్కు లేని బ్రతుకులు, నలిగి పోతున్న జీవితాలు, కాలంతో నడుస్తున్న మరి కొన్ని కుటుంబాలు ఇదే మా జీవితం, ఇక్కడే మా నివాసం అనుకొని జీవనం సాగిస్తున్నారు.

రియల్టర్ లక్షలు కావాలా 50గజాల స్థలం కావాలా అని రాయబారాలు సాగిస్తునే ఉన్నారు. ప్రభుత్వ స్థలం కొనడానికి, అమ్మడానికి మీరు ఎవరూ అంటూ చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థలం ఇలా అన్యాక్రాంతం అవుతున్నా అధికారులు మాత్రం ఏలాంటి చర్యలు లేక విచారణ చేయక పోవడంతో పలు అనుమానాలకు దారి తీస్తుంది.

**ప్రభుత్వ స్థలం అమ్మకం**

మొగిలిచర్ల శివారులో కోట మైసమ్మ దేవాలయం

# సీఎం పర్యటనకు సర్వం సిద్ధం



**ఈనెల 8వ తేదిన జిల్లాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన**

**కొండవటంచ లక్ష్మీనరసింహాస్వామి ఆలయ సందర్శన**

**పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన**

**మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారసభలో పాల్గొననున్న సీఎం రేవంత్‌రెడ్డి**

**సీఎం పర్యటన నేపథ్యంలో 1,050 మంది పోలిసులతో భద్రత ఏర్పాట్లు**

**జయశంకర్ భూపాలపల్లి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 6ః** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా పర్యటనకు జిల్లా అధికారయంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేస్తుంది. ఈనెల 8వ తేదిన ఆదివారం రోజున సీఎం జిల్లాలోని రేగొండ మండలంలోని కొడవటంచ లక్ష్మీ నరసింహా స్వామిని దర్శించుకోనున్నారు. రూ. 82.25 కోట్లతో ఆలయ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను సీఎం పరిశీలించనున్నారు. అభివృద్ధి పనుల్లో భాగంగా చేపడుతున్న ఆలయ గర్భగుడి నిర్మాణం, భక్తులకు, అర్చలకు వసతి గృహాల నిర్మాణం, రహా దారులు, త్రాగునీరు సంబంధిత పనులపై సీఎం అధికారుల వద్ద ఆరా తీయనున్నారు. అనంతరం ఆలయం వద్ద నిర్మించిన గెస్ట్‌హౌస్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. ఈనెల 18వ తేది నుంచి 21వ తేది వరకు వేదపండితుల సమక్షంలో ఆలయ పున:ప్రతిష్టాపన కార్యక్రమం జరుగనున్నందున సీఎం పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. అనంతరం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిర్వహించే బహిరంగసభలో

2 లో..



**-రూ.12కోట్ల 15లక్షలతో అభివృద్ధి పనులు..**

**-రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన**

**-ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్న యంత్రాంగం**

16లో...

# కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం మరో యాదాద్రి

**రేగొండ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచలోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం మరో యాదాద్రిలా అభివృద్ధి చెందుతోంది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక దృష్టి సారించి 12 కోట్ల 15 లక్షల రూపాయలతో విస్తృత అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ పనులకు శంకుస్థాపన ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరుగనుంది. సీఎం పర్యటన సందర్భంగా అధికారులు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. గర్భగుడి పునర్నిర్మాణం, పురవీధులు మొత్తం సీసీ రోడ్లు, షాపింగ్ కాంప్లెక్స్, ఆలయ ప్రాంగణం సీసీతో నిర్మాణం, వీఐపీలకు ప్రత్యేక అతిథి గృహం, అర్చకులకు సముదాయ గృహం వంటి సౌకర్యాలు అందు బాటులోకి వస్తున్నాయి. ముఖ్యమంత్రి శంకుస్థాపన వీఐపీ అతిథి

# ప్రభుత్వ స్థలం అమ్మడానికి, కొనడానికి మీరు ఎవరు

మొదటి పేజీ తరువాయి..

ప్రాంతంలో రోడ్డు ప్రక్కన వెలసిన గుడిసెలపై ఓ రియల్టర్ కన్ను వేసి పక్క ప్లాన్ తో గుడిసెలను నేలమట్టం చేయడానికి పథకం వేశారని గుడిసె వాసులు వాపోతున్నారు. ప్రభుత్వ స్థలం లో గుడిసెలు వేయడానికి అండగా ఉన్న వారిని తన వైపు తిప్పుకొని వైరం పెట్టి, గుడిసెల స్థల హద్దులపై అనుమానం పుట్టించారని ఆవేదన చెందుతున్నారు. తన వెంచర్ కు అడ్డుగా ఉన్న గుడిసెలు తీసి వేయడానికి లేని పోని కథలు అల్లి పలువురిని పైసల కు లొంగ తీసుకుని తన వైపు తిప్పుకొని గుడిసెలను కూల్చడానికి ప్రయత్నం చేసారని అంటున్నారు. గుడిసె వాసులు ఎక్కడికి వెళ్లినా ఏ ప్రభుత్వ కార్యాలయాలకు పోయిన తన అంగ బలం ఆర్థిక బలంతో అన్ని విధాలుగా తమపై ఒత్తిడి తీసుకువచ్చారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు సంవత్సరం క్రితం ప్రభుత్వ అధికారులను ఏర్పాటు చేసి మా 15 సంవత్సరాల కళా ను కూల్చి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ దిక్కు లేని ఏటు పోలేని స్థితిలో మరి కొన్ని కుటుంబాలు ఇదే మా జీవితం ఇక్కడే మా నివాసం అంటూ జీవన మనుగడ సాగిస్తున్నారు. రియల్టర్ లక్షలు పోయిన సరే కోట్లు సంపాదించాలని ప్రభుత్వ స్థలం స్వాధీనం చేసుకోవడానికి నిత్యం రాయబారాలు తన మనుషులను సాగిస్తునే ఉన్నారని చెబుతున్నారు. దాదాపు వెయ్యి గజాల ప్రభుత్వ స్థలం కోసం ఇప్పటికే తొమ్మిది గుడిసెల కు లక్షల రూపాయలు ఇచ్చారని తెలిపారు. ఒక్క గుడిసెకు ఒక లక్ష నుండి దాదాపు నాలుగు లక్షల దాకా ముట్ట చెప్పారని అక్కడ నివాసం ఉంటున్న వారు అంటున్నారు. మిగిలిన గుడిసె కోసం రాయబారులను పంపిస్తు లక్షలు కావాలా వెంచర్ లో యాభై గజాల స్థలం కావాలా అని మిగిలిన స్థలం కోసం ఒత్తిడి చేస్తున్నట్టు సమాచారం. ఇదిలా ఉంటే ప్రభుత్వ స్థలం కొనడానికి, అమ్మడానికి మీరు ఎవరూ అంటూ పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం అవుతున్న అధికారులు సైతం ఏం పట్టనట్టు అటు వైపు కన్నెత్తి చూడక పోవడంతో నగరం ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.



# ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘా ఉండాలి

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### నెలవారీ ఇవిఎం గోడౌన్ తనిఖీ చేపట్టిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త :** ఇవిఎం గోడౌన్ వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలోని ఇవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ నెలవారీ తనిఖీ చేశారు.ఇవిఎం గోడౌన్ సీళ్లను కలెక్టర్ పరిశీలించారు. అగ్నిమాపక పరికరాలు, సిసి కెమెరాలను పరిశీలించి, పనిచేస్తున్నవి, లేనిది అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సైరన్ మొగుతున్నది పరిశీలించారు. భద్రతా సిబ్బంది షిఫ్టు ల వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. భద్రతా లోపాలు లేకుండా చూడాలన్నారు. చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణం, ఎఫ్ఎల్సి చేపట్టుటకు కావాల్సిన కావాల్సిన భవన నిర్మాణం గురించి అధికారులకు సూచనలు చేశారు.కలెక్టర్ తనిఖీ సందర్భంగా కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఎన్నికల డిటి అన్సారీ, ఆర్ అండ్ బి ఏఇ లలిత, అధికారులు తదితరులు ఉన్నారు.

# సీఎం పర్యటనకు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి..

పాల్గొనున్నారు.

**ఇరిగేషన్ ప్రాజెక్టులకు నిధుల వరద ?**

భూపాలపల్లి నియోజకవర్గంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులకు సీఎం రేవంత్‌రెడ్డి వరాలజల్లు కురిపించే అవకాశం ఉంది. నియోజకవర్గంకు నూతన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రకటించే అవకాశం ఉంది. దీంతో పాటు పలు చెరువులు, కాలువల అభివృద్ధికి నిధులు మంజూరు అయ్యే అవకాశాలు ఉన్నాయి. సుమారు రూ.200 కోట్లకుపైగా ప్రతిపాదనలకు సంబంధించిన పనులకు సీఎం రేవంత్‌రెడ్డి పచ్చజెండా ఊపే అవకాశం ఉంది. భూపాలపల్లి మండలంలోని కొత్తపల్లి ఎస్ఎం వద్ద మోరంచవాగుపై, మొగుళ్లపల్లి మండలంలోని రంగాపూర్, టేకుమట్ల మండలంలోని కుందనపల్లి, రేగొండ మండలంలోని నాగుర్లపల్లి వద్ద చలివాగుపై లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు రూ. 50కోట్లతో సీఎం మంజూరుచేసే అవకాశం ఉంది. మోరంచవాగు, చలివాగులపై చాలా ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులకు సీఎం మోక్షం కలిగించే అవకాశం ఉంది. ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో కొన్నింటికి సీఎం రామప్ప కాలనీ వద్ద ఏర్పాటుచేస్తున్న బహిరంగసభలో శంకుస్థాపన చేయనున్నట్లు సమాచారం.

**50వేల మందితో బహిరంగ సభ**

మునిసిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి భూపాలపల్లి మునిసిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రచారం నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా భూపాలపల్లి జిల్లాలోని రామప్ప క్వార్టర్స్ సమీపంలో ఏర్పాటుచేస్తున్న బహిరంగసభలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొననున్నారు. సూమారు 50వేల మందిని సీఎం సభకు సమీకరిస్తున్నారు. సీఎం సభకు సుమారు 19వేల మంది మహిళ సంఘాల సభ్యులను సమీకరించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో అధికారులు పని మొదలుపెట్టారు. 30వేల వరకు పార్టీ శ్రేణులను సమీకరించే బాధ్యత ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పార్టీ ముఖ్యులకు అప్పజెప్పారు.

**1,050 పోలీసుల బందోబస్త్**

సీఎం రేవంత్‌రెడ్డి సీఎం హోదాలో మొదటిసారి పబ్లిక్‌మీటింగ్ అటెండ్ అవుతుండటంతో పాటు భూపాలపల్లి నియోజకవర్గంకు వస్తుండటంతో పోలీసులు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. సీఎం పర్యటన బందోబస్త్‌లో 1,050 మంది పోలీసులు విధులు నిర్వర్తించనున్నారు. సీఎంతో పాటు మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కొండా సురేఖ, సీతక్క జిల్లాకు వస్తుండటంతో 400 మంది పోలీసులు కొడవటంచ లక్ష్మీ నరసింహాస్వామి ఆలయం వద్ద, 650 మంది బహిరంగసభ విధుల్లో ఉండనున్నారు.

**కొడవటంచ నుంచి రోడ్డు మార్గంలో బహిరంగసభ వద్దకు?**

సీఎం రేవంత్‌రెడ్డి జిల్లాలో రెండు ప్రాంతాల్లో పర్యటిస్తుండటంతో అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. మొదట సీఎం కొడవటంచ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం సందర్శించి భూపాలపల్లిలో ఏర్పాటుచేస్తున్న బహిరంగ సభలో పాల్గొనున్నారు. కొడవటంచ నుంచి సభ స్థలంకు 22 కిలోమీటర్లు ఉండటంలో సీఎం సభ వద్దకు హెలికాప్టర్‌లో వస్తారా లేక రోడ్డు మార్గంలో వస్తారా అనే సందేహంగా మారింది. సీఎం రోడ్డు మార్గంలో సభ వద్దకు వస్తే ఏమార్గంలో తీసుకురావాలనేది పోలీసులకు సవాలుగా మారింది. భాగిర్తిపేట, కొడవటంచ రోడ్డు నిర్మాణంలో ఉండటంతో సీఎంను గోపాలపురం, కొత్తపల్లి ఎస్.ఎం మీదుగా తీసుకువస్తారో లేక లింగాల, రంగయ్యపల్లి, రేగొండ మీదుగా సభకు తీసుకువస్తారో చూడాలి. రోడ్డు మార్గంలో చాలా గ్రామాలో ఉండటంతో సీఎంను హెలికాప్టర్‌లోనే సభకు తరలించే అవకాశం ఉన్నట్లు భద్రత సిబ్బంది తెలిపారు.

# సింగరేణి స్కూల్స్ ఉన్నత ప్రమాణాల విద్యకు నిలయాలు

### మణుగూరు ఏరియా జిఎం దుర్గం రామచందర్

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 06:**




మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి పాఠశాలలో శుక్రవారం 48వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ హాజరై మాట్లాడుతూ సింగరేణి పాఠశాలలు ఉన్నత ప్రామాణల విద్యకు నిలయాలు సింగరేణి యాజమాన్యం ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా విద్యార్థులకు సకల సౌకర్యాలతో ఉన్నతమైన విద్యతో పాటు వైజ్ఞానిక సృజనాత్మకతను కూడా భోదిస్తూ ఉంటున్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, అంకితభావంతో చదువుతూ ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయ విద్యకు చదువుకున్న పాఠశాలకు పేరు ప్రతిష్టలు పెంచాలని సూచించారు. అనంతరం సింగరేణి జిఎం( సివిల్) అండ్ ఎడ్యుకేషన్ పాట్రాన్ మెంబర్ డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి క్రమ శిక్షణ, అంకితభావం, ఏకాగ్రత, సంకల్పం అవసరమని పేర్కొన్నారు. తొలుత సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కల్యాణి వార్షిక రిపోర్ట్ నివేదించినారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో క్రీడ్నాశాలలో పాల్గొన్న విద్యార్థులకు అతిథులు బహుమతులను అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి.ఈ కార్యక్రమంలోసింగరేణి పాఠశాల కరెస్పాండెంట్ అండ్ డిజిఎం(పర్సనల్) ఎస్. రమేష్, సేవా అధ్యక్షురాలు దుర్గం సుమతి, ఎస్ఓ టు జిఎం బి. శ్రీనివాస చారి, డిజిఎం( సివిల్) శివ ప్రసాద్, ఎంటీ (ట్రైనీ) శ్రీకర్, మెకానికల్ ఫోర్ మెన్ అన్విత, హెచ్ఎం ఆర్. కల్యాణి, ఎం. వేణు, ఎం.పి.మస్తాన్య, ఉపాధ్యాయులు, పిఈటి షాహిద్ తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరాలు పాల్గొన్నారు.

# అందరికీ ఆదర్శంగా వార్త




**కొత్తగూడెం, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:** పత్రిక అంటే కేవలం వార్తలు సేకరించి వాటిని పాఠకులకు చేరవేయడమే కాదని సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ముందుండి అందరిని కలుపుకొని పోవడం అంటూ వార్త దినపత్రిక నిరూపిస్తోందని జిల్లా జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాజేందర్ అన్నారు. స్థానిక శ్రీనిధి ఫంక్షన్ హాల్లో శుక్రవారం కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ, వార్త దినపత్రిక రీజినల్ మేనేజర్ జాగు వెంకటరత్నంతో కలిసి వార్త వివిపి క్రికెట్ టోర్నమెంట్ నాల్గవ సీజన్ జెర్సీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ.. ప్రస్తుత దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరికి వ్యాయామం అవసరమని, టెక్నాలజీ పేరుతో అందరూ కుర్చీలకే పరిమితమై విధులు నిర్వహిస్తున్నారని అప్పుడప్పుడు ఇలాంటి ఆటవిడుపు కార్యక్రమాలు నిర్వహించడం ఆరోగ్యానికి మంచిదని అన్నారు. వార్త పత్రిక ఆధ్వర్యంలో అన్ని డిపార్ట్మెంట్లను కలుపుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని, వచ్చే ఏడాది మరిన్ని క్రీడా పోటీలను ప్రవేశపెట్టి పత్రిక ఆధ్వర్యంలో నిర్వహిస్తే బాగుంటుంది అని చెప్పారు. ఈ సందర్భంగా కొత్తగూడెం డిఎస్పి ఆదినారాయణ మాట్లాడుతూ... వార్తాపత్రికలు వస్తున్న కథనాలు బాగున్నాయని పత్రిక ఆధ్వర్యంలో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడల పట్ల మక్కువ చూపుతూ ఆసక్తి ఉన్న శాఖలను పోటీలో పాల్గొనేలా చేయడం ప్రశంసనీయమన్నారు. కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి మాట్లాడుతూ... పత్రిక అంటే కేవలం కథనాలకే పరిమితం కాకుండా తమ వంతు బాధ్యతగా క్రీడా పోటీలు నిర్వహిస్తూ క్రీడల పట్ల అవగాహన పెంపొందించడంలో వార్తాపత్రిక ఒక మంచి కార్యక్రమం నిర్వహించడం అభినందించారు. ఎప్పుడు ఏదో ఒక పనిలో బిజీగా ఉండే ప్రభుత్వ శాఖల అధికారులు విలేకరులు అందరు కలిసి ఆటవిడుపుగా క్రీడల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. పత్రిక రథసారధి, వార్తాపత్రిక రీజినల్ మేనేజర్ జాగు వెంకటరత్నం మాట్లాడుతూ... తమ పత్రిక ఆధ్వర్యంలో వివిపి క్రికెట్ పోటీలో నిర్వహించడం ఇది నాలుగవసారి అని అన్నారు. ఎలాంటి ప్రవేశ రుసుము లేకుండా క్రికెట్ పోటీలు నిర్వహించడంతో పాటు పోటీల్లో పాల్గొనే క్రీడాకారుల కోసం మధ్యాహ్న భోజనాన్ని కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. వార్త పత్రిక యాజమాన్యం, విలేకరులు అందరు సమిష్టి కృషి ఫలితమే ఈ క్రీడా పోటీ విజయవంతం అని అన్నారు. మూడు దపాలుగా నిర్వహించిన క్రికెట్ పోటీలు విజయ వంతంగా పూర్తి చేసుకున్నమని, ఈనెల 28వ తేదీ నుండి జరిగే ఈ క్రికెట్ పోటీలను కూడా అందరం కలిసికట్టుగా పనిచేసి విజయవంతంగా పూర్తి చేస్తామన్నారు. వార్తాపత్రిక జిల్లా స్టాఫ్ రిపోర్టర్ శంకర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సింగరేణి డిప్యూటీ జనరల్ మేనేజర్ పాలడుగు శ్రీనివాస్, సిఐ నరేష్, ఏపీ జెన్కో ఈ ఈ శ్రీనివాస్, ట్రాన్స్కో ఏడిఈ మధు, కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి, ఎంఈఓ కృష్ణయ్య, యూనియన్ అధ్యక్షులు శ్రీనివాసరావు, బ్యూరోలు శ్రీనివాసరావు, పీవీ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.




# అంత్య పుష్కరాలకు చేపట్టిన అన్ని పనులు పూర్తి చేయాలి

**-దేవాదాయ శాఖ**

**ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్**

మహదేవపూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త





మే మొదటి వారం వరకు సరస్వతి అంత్య పుష్కరాలకు చేపట్టిన అన్ని పనులు పూర్తి చేయాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు. శుక్రవారం కాళేశ్వరంలో దేవాలయం, సరస్వతి ఘాట్, కాళేశ్వరం వంతెన, ముక్తి వనం తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం దేవాలయ ఈఓ కార్యాలయంలో పిఆర్, విద్యుత్తు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, దేవాదాయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సరస్వతి అంత్య పుష్కరాలు నిర్వహణకు ప్రభుత్వం 30 కోట్ల పనులు చేపట్టినట్లు తెలిపారు. పనులు పూర్తికి నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు. ఇంకా మూడు నెలలు సమయం మాత్రమే ఉన్నందున ప్రాధాన్యత ను గమనించి పనులు పూర్తి చేయాలని తెలిపారు. సరస్వతి ఆది పుష్కరాలకు 40 లక్షల మంది భక్తులు వచ్చారని, అంత్య పుష్కరాలకు దాదాపు 60 లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అన్ని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పనుల పురోగతి పై ప్రతి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పర్యవేక్షణ చేస్తామని తెలిపారు. కుదురుపల్లి బీరసాగర్ రహదారి నిర్మాణానికి అంచనాలు ఇవ్వాలని తెలిపారు. సిరొంచం నుండి గోదావరి ఘాట్ వరకు తాత్కాలిక రహదారి, వాహన పార్కింగ్ ఎర్పాటు కు ప్రతిపాదనలు తయారు చేయాలని తెలిపారు. టెంట్ సిటీ, పార్కింగ్, సరస్వతి ఘాట్, గోదావరి ఘాట్ జనరేటర్ల ఏర్పాటు చేయాలని అన్నారు. మ్యూజియం ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరణ చేయాలని ఈఓ ను ఆదేశించారు. స్వామి దర్శనానికి భక్తులు రద్దీ లేకుండా క్యూ లైన్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పనులు పర్యవేక్షణకు నోడల్ అధికారులను నియమించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ.. అంచనా ప్రతిపాదనల్లో మార్పులు ఉంటే రెండు రోజుల్లో ప్రతిపాదనలు అందచేయాలని సూచించారు. టెండర్ ప్రక్రియ పూర్తి చేసి సత్వరం పనులు ప్రారంభించాలని తెలిపారు. సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్ నోడల్ అధికారిగా ఉంటారని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్పీ సంకీర్త్, ధార్మిక సలహాదారుడు గోవింద హరి, జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, దేవాదాయ శాఖ ఈఈ దుర్గా ప్రసాద్, పిఆర్ ఇరిగేషన్, ఆర్ అండ్ బి, విద్యుత్ సమాచార శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం శ్రీ కాళేశ్వర-ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు దేవాదాయశాఖ సంప్రదాయం ప్రకారం పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.

## మద్దులపల్లి ఎస్సీకాలనీలోల తీరిన విద్యుత్ కష్టాలు

**-రెండు నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ల ఏర్పాటు**

**-సర్పంచ్ ఎల్పుల సరితకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్థులు**

మహదేవపూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల పరిధిలోని మద్దులపల్లి గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీ వాసుల దశాబ్దాల విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించింది. కాలనీలో లోవోల్టేజీ సమస్యతో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించిన గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత, ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారుల సత్వర స్పందన సర్పంచ్ విన్నపానికి సానుకూలంగా స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు, కాలనీలో విద్యుత్ సరఫరాను మెరుగుపరిచేందుకు యుద్ధప్రతిపాదికన చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా కాలనీలో రెండు నూతన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేశారు. వీటి ఏర్పాటుతో ఇకపై నాణ్యమైన విద్యుత్ అందుతుందని, లోవోల్టేజీ సమస్య తలెత్తదని అధికారులు ధీమా వ్యక్తం చేశారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన మహదేవపూర్ విద్యుత్ శాఖ ఏఈ శ్రీకాంత్‌కు, అలాగే క్షేత్రస్థాయిలో పనులను పర్యవేక్షి ంచిన లైన్ ఇన్‌స్పెక్టర్ సదానందం, ఏఎల్ఎం రాజు, మరియు వెంకటిలకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ సరిత కృషితో తమ సమస్య తొలగిపోయిందని కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మహాదేవపూర్ కాంగ్రెస్ నాయకులు

**-వోడ్నాల శ్రీనివాస్ ను గెలిపించాలని ఇంటింటి ప్రచారం**

మహదేవపూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండలకేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర ఏఐసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో శుక్రవారం పాల్గొన్నారు. మంథని పట్టణ కేంద్రంలోని 11వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వోడ్నాల శ్రీనివాస్‌కు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ప్రజలను కలిసి పార్టీ అభివృద్ధి ప్రణాళికలను వివరించి, మంథని పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి వోడ్నాల శ్రీనివాస్, మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కట్కం అశోక్, గుడాల శ్రీనివాస్, దందేరా రాజేందర్, కోట సమ్మయ్య, బుర్రి శివరాజ్, మోతే సాంబయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పెట్రోల్ బంక్‌లో కత్తితో బెదిరించి దోపిడీ

**-ఇద్దరు నిందితుల అరెస్ట్..రిమాండ్‌కు తరలింపు**

కాటారం, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త

పెట్రోల్ పోయించుకుని డబ్బులు అడిగినందుకు బంక్ సిబ్బందిపై కత్తితో దాడి చేసి, నగదు అపహరించుకుపోయిన ఇద్దరు నిందితులను కాటారం పోలీసులు అరెస్ట్ చేసి శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం..ఈనెల 3వ తేదీన అర్ధరాత్రి సుమారు ఒంటి గంట సమయంలో కాటారం గ్రామానికి చెందిన మెట్టు రంజిత్, సలేంద్ర రాజు అలియాస్ దేవరాజు అనే ఇద్దరు వ్యక్తులు స్కూటీపై స్థానిక భారత్ పెట్రోల్ బంక్‌కు వుళ్లినట్లు తెలిపారు. అక్కడ పని చేస్తున్న సిబ్బందిని పెట్రోల్ పోయామని కోరినట్లు తెలిపారు. సిబ్బంది పెట్రోల్ పోసి దానికి సంబంధించిన డబ్బులు ఇవ్వాలని అడగడంతో నిందితులు ఆగ్రహానికి గురయ్యారు. 'మమ్మల్నే డబ్బులు అడుగుతావా..?' అంటూ దుర్భాషలాడుతూ, తాము వెంట తెచ్చుకున్న కత్తి(తల్వార్)ను బయటకు తీశారు. బంక్ సిబ్బందిని తీవ్రంగా బెదిరించి, వారిపై దాడి చేసినట్లు తెలిపారు. అనంతరం బాధితుని జేబులో ఉన్న కలెక్ట్ నగదును బలవంతంగా లాక్కొని అక్కడి నుండి పరారయ్యారు. బాధితుడు అందించిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న కాటారం పోలీసులు దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలింపు చేపట్టి, సాంకేతిక ఆధారాలతో వారిని అదుపులోకి తీసుకున్నారు. నిందితుల నుంచి చోరీ చేసిన సొత్తును స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. కాగా నిందితులిద్దరినీ శుక్రవారం కోర్టులో హాజరు పరిచి, జ్యూడిషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు వెల్లడించారు. కాగా అసాంఘీక కార్యకలపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈసందర్భంగా కాటారం ఎస్సై శ్రీనివాస్ హెచ్చరించారు.



## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**-విద్యార్థులకు టీ షర్టులు ట్రాక్ ప్యాంట్లు పంపిణీ**

**-సేవభావం చాటుకున్న రాళ్ల బండి రవీందర్**

మహదేవపూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం ఎల్కేశ్వరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు రాళ్ల బండి రవీందర్ టీ షర్టులు, ట్రాక్ ప్యాంట్లు పంపిణీ చేశారు, సొంత ఊరిపై మమకారంతో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అండగా నిలవడం అభినందనీయమని ఎల్కేశ్వరం సర్పంచ్ పల్లె రాజయ్య అన్నారు. సుమారు 25 మంది పాఠశాల విద్యార్థులకు టీ షర్టులు, ట్రాక్ ప్యాంట్లు అందజేశారు. ఈ సందర్భంగా డిటిఎఫ్ మహాదేవపూర్ మండల అధ్యక్షులు మడక మధు మాట్లాడుతూ...ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు యూనిఫాంలో మెరవాలన్నారు. వారి కోరిక మేరకు రవీందర్, టీ షర్టుల వితరణ చేసినట్టు వారు తెలిపారు. సర్పంచ్ పల్లె రాజయ్య చేతుల మీదుగా విద్యార్థులకు దుస్తులను పంపిణీ చేశారు. కొత్త దుస్తులు ధరించిన విద్యార్థుల మొహాల్లో ఆనందం వెల్లివిరిసింది. ప్రధానోపాధ్యాయురాలు స్పందన, డిటిఎఫ్ జనరల్ సెక్రెటరీ కొత్తపల్లి సారంగపాణి, స్టేట్ కౌన్సిలర్ ప్రభాకర్ రెడ్డి మండల వైస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి గాయత్రి, వార్డు సభ్యులు మాదరి రాజన్న, విద్యార్థుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## దూరవిద్యాకేంద్రం డిగ్రీ, పీజీ ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ దూరవిద్య కేంద్రం "సెంటర్ ఫర్ డిస్టెన్స్ అండ్ ఆన్లైన్ ఎడ్యుకేషన్" ఆధ్వర్యంలో డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్ రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఆన్లైన్‌లో దరఖాస్తులు నమోదు చేసుకోవడానికి మార్చి 25 వరకు గడువు ఉందని, మరిన్ని వివరాల కోసం దూరవిద్య కేంద్రం వెబ్‌సైట్ ను చూడవచ్చునని కేంద్ర సంచాలకులు ఆచార్య సురేష్ లాల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్లు డాక్టర్ శ్రీనివాస్ ముంజుమ్, డాక్టర్ బ్రహ్మయ్య, కాంపస్ కాలేజీ ప్రిన్సిపల్స్ ఆచార్య టి.మనోహర్, ఆచార్య రాజేంద్ర కట్ల, ఆచార్య ఎం. శ్రీనివాస్, డాక్టర్ నాగరాజు పాల్గొన్నారు.

## ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో నూతన ప్రజాప్రతినిధులకు సన్మానం

**ధర్మసాగర్ ఫిబ్రవరి 6( ప్రభాతవార్త ):**

ఎంఆర్‌పీఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా ధర్మసాగర్ సర్పంచ్ గా ఎన్నికైన మాచర్ల జ్యోతి ఏలియా, వార్డు సభ్యులకు సన్మాన మహోత్సవం గ్రామపంచాయతీ ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు శాంతి సాగర్ మాదిగ, ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ మాజీ పొలిట్‌బ్యూరో సభ్యులు బొడ్డు దయాకర్ మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా దయాకర్ మాదిగ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు జెండాలు పక్కనబెట్టి ధర్మసాగర్ గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతినెల గ్రామసభలు నిర్వహించి గ్రామ సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ఎంఆర్‌పీఎస్ ఎల్లప్పుడూ సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొర్రా బిక్షపతి మాదిగ ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి కుమ్మరి రాజన్న మాదిగ ఎం ఈ ఎఫ్ జాతీయ నాయకులు గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎం ఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి సోంపల్లి అన్వేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొట్టే శంకర్ మాదిగ మండల నాయకులు తాటికాయల



అశోక్ ఎం ఆర్ పి ఎస్ మండల నాయకులు తాటికాయల శంకర్ ఎం ఆర్ పి ఎస్ మండల నాయకులు చిలుక రాజు ఎం ఆర్ పి ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నిమ్మ సుదర్శన్ రెడ్డి బీజేపీ సినియర్ నాయకులు బొడ్డు ప్రదీప్ కుమార్ వరంగల్ మార్కెట్ డైరెక్టర్ కూనూర్ రాజు మాజీ సర్పంచ్ రొండి రాజు మాజీ ఎంపీటీసీ కొలిపాక రమేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొడ్డు చిన్న ప్రభుదాస్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పుట్ట ప్రదీప్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొడ్డు సురేష్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బొడ్డు రమణాకర్ బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు బొడ్డు ప్రభుదేవ్ బిఆర్ఎస్ మండల నాయకులు బొడ్డు వంశీ బి ఆర్ ఎస్ యూత్ నాయకులు, యూత్ నాయకులు నక్క సిద్దు బొడ్డు క్రాంతి రనదేవ్ యూత్ నాయకులు బన్నీ, రజినీకాంత్ అక్షయ్ జాలిగాపు శ్యామ్ యోహాను కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.




## 9,10న సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలు.

ప్రభాతవార్త సుబేదారి:



హనుమకొండ జిల్లాస్థాయి సీఎం కప్ 2025 పోటీలు ఈనెల 9,10 తేదీల్లో జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహిస్తున్నామని హనుమకొండ జిల్లా క్రీడాభివృద్ధి అధికారి గుగులోతు అశోక్ కుమార్ తెలిపారు. 9వ తేదీన అథ్లెటిక్స్, కబడ్డీ, ఖో ఖో, వాలీబాల్, యోగ, క్యారం, చెస్, బాస్కెట్ బాల్, హ్యాండ్ బాల్, నెట్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టైక్వాండో, ట్రయ్ తలాన్ క్రీడాంశంలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే 10వ తేదీన ఫుట్ బాల్, కరాటే, బేస్ బాల్, బాక్సింగ్, సైక్లింగ్, జూడో, కిక్ బాక్సింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, వుషు, జిమ్నాస్టిక్స్, హాకీ, పవర్ లిఫ్టింగ్, స్కేటింగ్, బ్యాడ్మింటన్, సాఫ్ట్ బాల్, పారా గేమ్స్ లో పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అలాగే ఆర్చరీ, ఆత్య పత్యా, బిలియర్డ్ అండ్ స్నూకర్, కానోయింగ్ అండ్ కాయాకింగ్, ఫెన్సింగ్, లాన్ టెన్నిస్, మాల్కంబ్, పికిల్ బాల్, రోయింగ్, సెయిలింగ్, సెపక్ తక్రా, షూటింగ్, స్క్వాష్, టేబుల్ టెన్నిస్, వెయిట్ లిఫ్టింగ్ క్రీడాంశంలో సెలక్షన్స్ మాత్రమే నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోటీలకు వచ్చే క్రీడాకారులు సీఎం కప్ ఆన్లైన్ రిజిస్ట్రేషన్ పత్రంతోపాటు, సంబంధిత ఎంపీడీవో లేక ఎంఈఓ ధ్రువీకరించిన ఎంట్రీ ఫామ్ తో ఉదయం 8 గంటలకు హాజరుకావాలని కోరారు. ఇతర వివరాలకు సంబంధిత మండల పీడీ, పీఈటీలను సంప్రదించాలని అశోక్ కుమార్ కోరారు

## పుర పీఠాన్ని అధిష్టించాలని ఆరాటం

**( పరకాల ప్రభాత వార్త )**

పరకాల పరపాలక సంఘం పరిధిలోని ప్రధాన పార్టీలకు మున్సిపోల్స్ లో మెజార్టీ స్థానాలను కైవసం చేసుకోవాలనే ఆరాటం నెలకొంది. ఈ నేపథ్యంలో ఆయా ప్రధాన పార్టీలు ఖర్చుకు వెనకాడని అభ్యర్థులనే బరిలో నిలిపినట్లుగా ప్రచారం. రెండు పర్యాయాలు రాష్ట్రంలో అధికారంలో కొనసాగిన బిఆర్ఎస్ గత అసెంబ్లీ ఎన్నికలలో పరాజయం పాలు కావడం గమనార్హం. అయినా మూడు ప్రధాన పార్టీల్లో బిఆర్ఎస్ రెండవ స్థానంలో నిలిచింది. అలాగే అధికారం కోల్పోయినప్పటికీ ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికలలోనూ తన ఉనికిని చాటుకొని రెండవ స్థానాన్ని దక్కించుకుంది. అదే జోష్ లో పురపాలక ఎన్నికలలో కూడా సత్తా చాటాలని సన్నద్ధమై తన అభ్యర్థులను బరిలో నిలిపింది. ఇందులోను పార్టీ ఉనికిని ప్రతిష్టాపించుకుంటే రాబోయే ఎన్నికలలో "జయం" వరిస్తుందని యోచిస్తోంది. పరకాల ప్రాంతంలో నామమాత్రంగా ఊరికి ఉన్న బిజెపి గతపురపాలక ఎన్నికలలో ఐదు స్థానాలను గెలుచుకొని తన ఉనికిని ప్రతిష్టాపించుకుంది. గత అసెంబ్లీ ఎన్నికలలో కూడా కోర్టు శాతాన్ని పెంచుకుందని ఆ పార్టీ వర్గీయులే స్పష్టం చేస్తున్నారు. ప్రస్తుత పురపాలక ఎన్నికల్లోనూ ఎక్కువ స్థానాలు గెలుపొంది చైర్మన్ పదవి తగ్గించుకునేందుకు ప్రయత్నిస్తోంది. అలాగే గత పురపాలకంలో కేవలం ఒక్క స్థానంలో మాత్రమే గెలిచి పార్టీ ఉనికిని చాటుకున్న ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్, ప్రస్తుత ఎన్నికలలో మెజార్టీ స్థానాలతో పురపాలక చైర్మన్ గిరిని అధిష్టించాలని గురి పెట్టింది. పరకాల పురపాలక మండలిలోని 22 కౌన్సిలర్ వార్డు స్థానాలను గెలుచుకోవాలని, అలాంటి అభ్యర్థులకే బి ఫామ్ ఇచ్చినట్లు ప్రచారంలో ఉంది. మెజార్టీ స్థానాలు దక్కించుకున్న ఇతరులతో కలిసి చైర్మన్ పదవిని దక్కించుకునేలా యోచిస్తున్నారు. అయితే ఇది కుదిరేలా లేదు అనేది కూడా సమాయత్తం కావాలని చూస్తున్నారు. అధికారం, అధికారేతర పార్టీలు రసవత్తరంగా సాగే ప్రస్తుత ఎన్నికలలో ఖికౌన్ బనేగా చైర్మన్‌ఖి వేచి చూడాల్సిందే 13 దాకా !

## పెట్టుబడిదారుల సేవలో తరిస్తున్న ప్రధాని మోడీ




**ఫిబ్రవరి 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ పెట్టుబడుదారుల సేవలో తరిస్తూ కార్మికులను కట్టు బానిసలుగా తయారు చేసేందుకే నాలుగు లేబర్ కోడులు తెచ్చారని కార్మిక నాయకుడు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ విమర్శించారు. శుక్రవారం హనుమకొండ లోని అశోక కన్వెన్షన్ సెంటర్లో ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు, ఐఎన్టియుసి, ఏఐసిటియు, బిఆర్టియు, టిఎన్టియుసి ఐఎఫ్టియు, సంఘాల ఆధ్వర్యంలో సన్నాహక సదస్సు నాయిని రవి, బొట్ల చక్రపాణి, ఎం శ్రీనివాసరావు (ఎం ఎస్ రావు) రాజేందర్, కస్తూరి రవి, మామిడి శ్యాంసుందర్, అధ్యక్షతన జరిగింది..ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్, రాగుల రమేష్ లు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక సంఘాలు కార్మిక చట్టాలు లేని దేశంగా మార్చాలని కార్మికుల్ని నిరాయుదులను చేసి పెట్టుబడిదారులు పారిశ్రామికవేత్తలు కార్పొరేట్లకు బంగారు పళ్లెంలో పెట్టి బహుమానం ఇచ్చేందుకు సిద్ధమైందని వారు అన్నారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోర్టులను రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం, 2025 విబిజీ రాంజీ చట్టం, విత్తన సవరణ బిల్లు ఎల్ఐసి లో 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించడం లాంటి ప్రమాదకర నిర్ణయాలను బిజెపి తక్షణమే ఉపసంహరించుకోవాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కార్మికులు ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడులను ఆరు సంవత్సరాల క్రితం తెచ్చిందని వీటికి వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడిన ఫలితంగా ఇంతకాలం వాటిని అమలు చేయకుండా ఆపగలిగామని, కానీ నేడు మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ అమలుతో కార్పొరేట్ సంస్థల సులభతర వ్యాపారానికి ద్వారాలు తెరిచిందని కార్పొరేట్ల ప్రయోజనాలు వారి లాభాలను పెంచేందుకు 2025 నవంబర్ 21వ తేదీన లేబర్ కోర్సు అమలుకు నోటిఫికేషన్ జారీ చేసిందని తక్షణమే వాటిని ఉపసంహరించుకోపోతే రాబోవు కాలంలో పెద్ద ఎత్తున ఐక్య ఉద్యమాలు చేస్తామని వినయ్ భాస్కర్, రాగుల రమేష్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సిఐటియు జిల్లా ఆఫీస్ బేరర్స్ జి ప్రభాకర్ రెడ్డి, పుల్ల అశోక్, బి.మహేష్ బి.సంపత్,సిహెచ్ రాజేశ్వరి, జే.సుధాకర్, శ్రీనివాస్,బిఆర్టియు కో కన్వీనర్ ఇంజాల మల్లేశం, ఏ ఐ సి టి యు నాయకులు మంద భద్రయ్య, కూతురు ఇంద్రారెడ్డి, మట్టెడ మొగిలి, విజయ్, ఆటో యూనియన్ అధ్యక్షులు ఈసంపల్లి సంజీవ, వరంగల్ బ్యాంకు యూనియన్ సెక్రటరీ శశిధర్ రెడ్డి, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఆంజనేయులు, ఎండి ఇస్మాయిల్, పాలడుగుల శివకుమార్, రజిత అనిత, యాకూబీ, శోభ శ్రీవాణి లతోపాటు ఉద్యోగ కార్మికులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలోనే పరకాల అభివృద్ధి

**ఆత్మకూరు ప్రభాతవార్త ఫిబ్రవరి 6**



మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే పరకాల నియోజకవర్గంలో పేదల బతుకులు బాగుపడతాయని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ అన్నారు. పరకాల మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ, గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి లేకపోయిందని విమర్శించారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కృషితో పరకాల పట్టణ అభివృద్ధికి 75 కోట్ల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి పనులు, వీధిదీపాలు, పార్కుల అభివృద్ధి వంటి పనులు చేపట్టామని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యంలోనే నిజమైన అభివృద్ధి సాధ్యమని, ప్రజలు చేయి గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి ఓటేస్తేనే అభివృద్ధి

**పరకాల ఫిబ్రవరి 6 (ప్రభాత వార్త )**

మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు గెలిస్తే నే పట్టణ అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 12 వ వార్డు అభ్యర్థి ఆకుల లావణ్య శ్రీధర్ కు మద్దతుగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే పట్టణ అభివృద్ధికి నయాపైసా నిధులు రావన్నారు. అలాగే, ఉనికి కోసం పోరాడుతున్న బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, అది కేవలం ఓటును వృథా చేసుకోవడమేనని పేర్కొన్నారు. ఈ రెండు పార్టీలు కూడా ప్రజా సమస్యలను గాలికొదిలేశాయని, కేవలం రాజకీయ లబ్ధి కోసమే ప్రాధాన్యత ఇస్తున్నాయని ఆయన ఆరోపించారు. పట్టణాల సమగ్ర అభివృద్ధికి కేంద్ర నిధులే కీలకమని, బిజెపి గెలిస్తేనే కేంద్రం నుండి నేరుగా నిధులు వస్తాయని స్పష్టం చేశారు. స్మార్ట్ సిటీలు, అమృత్ పథకం వంటి కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా పట్టణాల రూపురేఖలు మార్చవచ్చని, ఆ నిధులు సక్రమంగా వినియోగం కావాలంటే బిజెపికి అధికారం ఇవ్వాలని కోరారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ అండతో తెలంగాణలోని మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో ఓటర్లు విజ్ఞతతో ఆలోచించి అభివృద్ధి వైపు నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొలను సంతోష్ రెడ్డి,,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మునిసిపల్ ఎన్నికల కన్వీనర్ డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కాచం గురు ప్రసాద్, మాజీ జిల్లా అధ్యక్షుడు సీనియర్ నాయకులు మంద ఐలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్ పి జయంత్ లాల్,దేవునూరి మేఘనాథ్,వార్డు కన్వీనర్లు దగ్గు విజయేందర్ రావు, తీగల భరత్ గౌడ్, మాజీ పట్టణ అధ్యక్షుడు మార్తా బిక్షపతి,ఎల్లుగూర్ రంగంపేట గ్రామ సర్పంచ్ బెజ్జంకి శేషాద్రి,మండల అధ్యక్షులు ఎరుకల దివాకర్, దామెరొప్పుల చంద్రమోళి,సిరింగి సతీష్,పట్టణ నాయకులు, కార్యకర్తలు,, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# స్త్రీ నిధి..మహిళా సంఘాలకు ఉపాధి..

ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.





ములుగు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో స్త్రీ నిధి, సెర్ప్ సిబ్బందికి సమన్వయ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్త్రీ నిధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో ఎండి మాట్లాడుతూ స్త్రీ నిధి సంస్థ ఏర్పాటుకు గల కారణాలు దాని ఆవశ్యకత గురించి వివరించారు. జిల్లాలో ఉన్న ప్రతి సంఘ సభ్యురాలికి రుణాలు అందజేయాలని, బకాయిపడిన సంఘ సభ్యుల నుండి బకాయిల వసూలు చేయాలని, సంఘ సభ్యులు మైక్రో ఫైనాన్స్ సంస్థల బారిన పడకుండా చూడాలని చెప్పడం జరిగినది. అదేవిధంగా స్త్రీ నిధి నుండి ఈ ఆర్థిక సంవత్సరానికి గాను 22 కోట్ల లక్ష్యంలో 12 కోట్లు రుణ వితరణ చేయడం జరిగినది, ఇంకా చేయవలసినది ఈనెల చివరిలోగా రుణ లక్ష్యాన్ని పూర్తి చేయాలని, జిల్లా రికవరీ 90 శాతంకు తీసుకురావాలని కోరడం జరిగిందన్నారు.మేడారం జాతరలో భాగంగా ప్రత్యేక జీవన ఉపాధిలను గుర్తించి వారికి సరైన సమయంలో రుణ సౌకర్యం కల్పించి వారి ఆదాయ అభివృద్ధికి ప్రత్యేక రుణాలు అందజేసినందుకు సిబ్బంది అందరిని అభినందించడం జరిగినది. భవిష్యత్తులో మరిన్ని కొత్త జీవనోపాదులను గుర్తించి వారికి అవసరమాగు నిధులను సమకూర్చాలని స్త్రీ నిధి నుండి కూడా ప్రత్యేక రుణ సదుపాయాలను సమకూరుస్తామని ఈ సమావేశంలో చెప్పడం చెప్పారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ సంపత్ రావు మాట్లాడుతూ... స్త్రీ నిధి సంస్థ ద్వారా ఇప్పటివరకు జిల్లాలో వివిధ జీవనోపాదులకు రుణాలు మంజూరు చేయడం జరిగినదని, బకాయి ఉన్న సంఘ సభ్యుల నుండి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి బకాయి లేకుండా పూర్తిస్థాయిలో రికవరీ అయ్యేలా చూడాలని,జిల్లా లక్ష్యాన్ని పూర్తి చేస్తామని అదేవిధంగా అదనంగా ఇంకా రుణాలను మంజూరు చేస్తామని ప్రత్యేక జీవనోపాదులను గుర్తించి వాటికి రుణ సదుపాయాలను అందజేస్తామని ప్రస్తుత సంవత్సర లక్ష్యాలను ఫిబ్రవరి చివరినాటికి పూర్తి చేయాలని సమావేశంలో తెలిపారు.జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ లక్ష్యాలు ఏవైతే ఉన్నాయో అన్నింటిని నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని హామీ ఇస్తూ సెర్ప్ స్త్రీ నిధి సిబ్బందినీ ఆదేశించారు. అడిషనల్ డిఆర్డిఓ గొట్టే శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా శ్రీనిధి ఎండి ఆదేశాలను కచ్చితంగా నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని సిబ్బంది అందరి సమన్వయంతో కావలసిన సమావేశాలు ఏర్పాటు చేసి లక్ష్యాలను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు గ్రామీణభివృధి అధికారి గొట్టె శ్రీనివాస్, స్త్రీ నిధి జోనల్ మేనేజర్ రవికుమార్, ఆర్ ఎం అశోక్ , డిపిఎమ్స్ గడ్డం శ్రీనివాస్ , రాజు, దేవానంద్, ఏపీఎమ్స్ సీసీలు అందరూ హాజరయ్యారు.

## సీఎం పర్యటన భద్రతా ఏర్పాట్లలో ఎస్పి సుధీర్ రామనాథ్ కేకన్.

కొడవటంచ కార్యక్రమానికి పూర్తి బందోబస్త్ ఇంచార్జ్‌గా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్.

ముందస్తుగానే స్వయంగా భద్రతా చర్యలను చేపట్టిన ఎస్పి.





**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపాలపల్లి పర్యటనలో భాగంగా కొడవటంచ గ్రామం, రేగొండ మండలం లక్ష్మీనరసింహ స్వామి ఆలయ సందర్శన సందర్భంగా ములుగు జిల్లా ఎస్పి సుధీర్ రామనాథ్ కేకన్ కి బాధ్యతలు అప్పగించారు. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామనాథ్ కేకన్ ముందస్తుగానే స్వయంగా వెళ్లి బందోబస్తు చర్యలను చేపట్టారు.ఆలయ ప్రాంగణం, హెలీప్యాడ్, ఎన్‌రూట్ మార్గాలు, బైక్ పేట్రోలింగ్, ఆలయ యాక్సెస్ కంట్రోల్, ఆలయ గెస్ట్ హౌస్, పార్కింగ్ ప్రాంతాలు తదితర కీలక ప్రాంతాల్లో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లపై స్థానిక అధికారులకు సూచించారు.ముఖ్యమంత్రి పర్యటన సురక్షితంగా, సజావుగా జరిగేలా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా పోలీస్ విభాగం అప్రమత్తంగా విధులు నిర్వహించేలా బందోబస్త్ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఘనపూర్ సి ఐ కరుణాకర్, ఎస్ ఐ రాజేష్ పాల్గొన్నారు.

## విజన్ స్కూలు విద్యార్థులు వ్యవసాయ క్షేత్ర సందర్శన

వెంకటాపురం అర్బన్ ప్రభాతవార్త:

మండలం కేంద్రము లోని విజన్ పాఠశాల విద్యార్థులకు వ్యవసాయ క్షేత్ర విద్యా సందర్శించన వినూత్న కార్యక్రమం కు శుక్రవారం శ్రీకారం చుట్టింది. పాఠశాల కరస్పాండెంట్ వెంకట రామారావు బాహుబలేంద్రుని నేతృత్వంలో సమీపంలోని మొక్కజొన్న వ్యవసాయ క్షేత్రానికి విద్యార్థులనుతీసుకెళ్లారు. మొక్కజొన్న పంట నిర్మాణం, పంట సాగు విధానం, కర్షకులు,వ్యవసాయ కూలీలు పడే కష్టం గురించి ప్రత్యక్షంగా చూపించి వివరించారు. ఆహార ధాన్యాల విలువ, కర్షకుల ప్రాముఖ్యత, వ్యవసాయ రంగం మన జీవితానికి ఎంత ముఖ్యమో విద్యార్థులకు స్పష్టంగా అర్థం అయ్యే రీతిలో అవగాహన కల్పించారు.అనేక మంది విద్యార్థుల తల్లిదండ్రులు వ్యవసాయ రంగానికి చెందినవారేనని గుర్తుచేస్తూ, వారి కష్టానికి గౌరవం ఇవ్వడం, ఆహారాన్ని వృథా చేయకూడదనే భావనను విద్యార్థులలో నాటే ప్రయత్నం చేశారు.విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం పాఠ్యాంశాలతో పాటు ప్రాయోగిక విద్యాకు ప్రాధాన్యం ఇవ్వాలి అని భోధన ఉపాధ్యాయులు తెలిపారు.






## రెండో రోజు కొనసాగిన మేడారం హుండీల లెక్కింపు.

ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త.

మేడారం జాతరలో భక్తులు వేసిన కానుకలకు సంబంధించిన హుండీలను హనుమకొండలోని కళ్యాణమండపంలో లెక్కింపు జరుగుతుంది. రెండవ రోజు 160 హుండీలు లెక్కింపు జరపగా వచ్చిన ఆదాయం మూడు కోట్ల 54 లక్షల 25 వేల 200 రూపాయలు గా తెలిపారు. గురువారం, శుక్రవారం హుండీల లెక్కింపు ద్వారా వచ్చిన ఆదాయం ఆరు కోట్ల నాలుగు లక్షల 53 వేల 636 రూపాయలు వచ్చింది.గట్టమ్మ తల్లి దగ్గర హుండీల ద్వారా వచ్చిన ఆదాయం 13 లక్షల 6 వేల 436 రూపాయలు.

## కల్లుగీత కార్మికుల సమస్యలపై సమరభేరి మోగిస్తాం

ఈనెల 17న చలో ఇంద్ర పార్క్ నిరాహార దీక్షలను జయప్రదం చేయండి.

కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్



**గోవిందరావుపేట ప్రభాతవార్త** పసర రాంపూర్ ;తాటి వనంలో కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ను ఆవిష్కరించి బుర్ర శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, కల్లుగీత కార్మికులు ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం కల్లుగీత కార్మికులకు అనేక హామీలు ఇచ్చిందని రెండు సంవత్సరాలు పూర్తయిన ఇప్పటివరకు ఒక హామీ కూడా నెరవేర్చక పోవడం దుర్మార్గమైన చర్య అని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ ఆరోపించారు. మూడు సంవత్సరాల పెండింగ్ లో ఉన్న ఎక్స్ గ్రేషియా లను మరియు తాడి కార్పొరేషన్ చెక్కులను కూడా తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఏజెన్సీ ఏరియాలో రద్దు చేసిన సొసైటీల విషయంపై ముఖ్యమంత్రి స్పందించి సొసైటీలను పునరుద్ధరణ చేయాలని అన్నారు.గత మూడు సంవత్సరాలుగా 50 సంవత్సరాల నిండిన కల్లుగీత కార్మికులకు పెన్షన్ సైట్ ఓపెన్ చేయకుండా పెన్షన్ రాకపోవడంతో గీతా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రతి గీత కార్మికునికి టూ వీలర్ బైక్ ఇవ్వాలని వారి డిమాండ్ చేశారు. పది లక్షలు ఎక్స్ గ్రేషియా జీవో తక్షణమే విడుదల చేయాలని వారు అన్నారు. కల్లు గీత కార్మికుల సమస్య ల పైన ప్రభుత్వనిర్లక్ష్యం ను నిరసిస్తూ ఈ నెల 17నచలో ఇంద్ర పార్క్ నిరాహార దీక్ష పెట్టడం జరిగిందని అప్పటికి ప్రభుత్వం తీర్చకపోతే చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడతామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు జక్కు రాజు గౌడ్ ,మండల ఉపాధ్యక్షులు మేరుగు సుధాకర్ గౌడ్ , గండు రాంబాబు గౌడ్ పూజారి సారంగం గౌడ్ బుర్ర వెంకన్న గౌడ్ బొమ్మగాని షణ్ముఖ గౌడ్, జక్కు మొగిలి గౌడ్ ,కక్కెర్ల శ్రీనివాస్ గౌడ్, పంజాల ఉదయ్ కుమార్ గౌడ్, పెరుమాండ్ల రవీందర్ గౌడ్, తోపాటు 15 మంది పాల్గొన్నారు.

## అంగన్వాడీ పిల్లలకు బోధనోపకరణాల పంపిణీ

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని చౌలమద్ది గ్రామ అంగన్వాడీ కేంద్రం 2లో సామాజిక వేడుకలో భాగంగా శుక్రవారం పిల్లలకు అనుమాండ్ల సురేష్ అన్నపూర్ణ లు బోధనోపకరణాలు పంపిణీ చేశారు.అలాగే పిల్లలకు అక్షరబ్యాసం చేయించారు. ఈకార్యక్రమలో సర్పంచ్ కనక భారతి,ఉప సర్పంచ్ రాజేశ్వర్,కార్యదర్శి రవి, అంగన్వాడీ టీచర్ దీప తదితరులు పాల్గొన్నారు.

ఏటూర్‌నాగారం వార్త

## దళిత పక్షపాతి ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డిడాక్టర్ పెరుమాండ్ల

ఫిబ్రవరి 06, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్



:హనుమకొండలోని అశోక జంక్షన్ వద్ద గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులు మరియు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై చేస్తున్న అసత్య ఆరోపణలను ఆయన తీవ్రంగా ఖండించారు.ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ ద్వంద్వ నీతి : గతంలో బిఎస్పిలో ఉన్నప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు కేవలం కమిషన్ల కోసమే కట్టారని విమర్శించిన ప్రవీణ్ కుమార్ , ఇప్పుడు బిఆర్ఎస్ లో చేరి కాంగ్రెస్ పార్టీనే బాంబులు పెట్టి ప్రాజెక్టును పేల్చిందని మాట్లాడటం హాస్యాస్పదం. ఆయన తన మేధావితనాన్ని పక్కన పెట్టి రాజకీయ లబ్ధి కోసం పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారు. నాయిని రాజేందర్ రెడ్డి దళితులను అవమానించారని బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం నిజం లేదు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే దళితుల స్మశాన వాటిక కోసం మూడు ఎకరాల భూమిని కేటాయించిన ఘనత ఆయనది. దళిత నాయకులను ఎప్పుడూ తన పక్కనే కూర్చుండబెట్టుకుని, వారికి పనుల్లో భాగస్వామ్యం కల్పిస్తూ నాయకులుగా తీర్చిదిద్దుతున్న వ్యక్తి రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యే నిరంతరం ప్రజల మధ్య ఉంటూ అభివృద్ధి పనులు చేస్తున్నారు కాబట్టే ప్రజలు ఆయనను ఆదరిస్తున్నారు. ఏమీ తెలియని కొందరు మూర్ఖులు మాత్రమే ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. బిఆర్ఎస్ అధిష్టానానికి హెచ్చరిక: కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లు చెప్పినట్లు ఆడటానికి ప్రవీణ్ కుమార్ ని ఒక పావులా వాడుకోవడం సరికాదు. ఒక మాజీ ఐఏఎస్ అధికారి ఇలాంటి తలా తోక లేని విమర్శలు చేయడం ఆయన స్థాయికి తగదు అని అన్నారు. "ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి పై లేదా మా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పై బురద జల్లడం మానుకోవాలి, ఇలాంటి దుష్ప్రచారాలు కొనసాగితే కేటీఆర్ ని వరంగల్ జిల్లాలో తిరగనివ్వమని హెచ్చరిస్తున్నాం అని అన్నారు. కాంగ్రెస్ శ్రేణులు తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నాయి."ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు బంక సరళ, స్టేట్ ఎస్సీ డిపార్ట్మెంట్ కన్వీనర్ ఆరూరి సాంబయ్య, వినయ్, ఎర్ర మహేందర్, సంగీత్, సుధాకర్. స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ శ్వేత, అనిల్, వల్లాల జగన్ గౌడ్, అడ్వకేట్ రాజ్ కుమార్, శ్యామ్, అడ్వకేట్ ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

## జాతర ప్రత్యేక దారి మరణాలకు రహదారి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ఫిబ్రవరి 6 :



మేడారం జాతర వస్తుందంటే ములుగు జిల్లా ప్రధాన రహదారులన్నీ కొత్త రోడ్లతో కలకలాడుతాయి. కానీ కనీసం జాతర తర్వాత వారం రోజులు గడవక ముందే రోడ్లన్నీ చిత్తడైపోతాయి. రోడ్లు మొత్తం ధ్వంసం అయి ప్రమాదాలకు కారణం అవుతాయి. ఇది ప్రతిసారి జాతర సందర్భంగా జరిగిన తంతునే కానీ, ఈసారి జంగాలపల్లి నుండి ఘనపూర్ క్రాస్ గాంధీనగర్ వరకు వేసిన బీటీ రోడ్డు కనీసం వారం రోజులు కూడా ఉండటం లేదంటే ఎంత నాణ్యతగా వేశారో అర్థం చేసుకోవచ్చు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా మేడారంకు వచ్చే రహదారులన్నీ వచ్చి పోయే వాహనాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా రోడ్డు ప్రమాదాలు జరగకుండా నూతన రోడ్లు వేసి కోట్లాది రూపాయలు తో రోడ్ల నిర్మాణం చేస్తుంటారు. అందులో భాగంగా జంగాలపల్లి క్రాస్ నుండి ఘనపూర్ క్రాస్ (గాంధీనగర్) వరకు మేడారం జాతర మూడు రోజులు ముందు బీటు రోడ్డు వేశారు. అది కేవలం మూడంటే మూడు రోజులు పనిచేసి మొత్తం రోడ్ అంతా పెచ్చులుడుతుంది. కాంట్రాక్టర్ల కమిషన్ల కోసం అధికారులు పనిలో నాణ్యత పట్టించుకోకుండా మరి ఇంత దుర్మార్గంగా పనులు చేయించడం విడ్డూరంగా ఉందని ప్రజలు పెదవిరుస్తున్నారు. వెంకటాపూర్ పాలంపేట మధ్య మార్గంలో రోడ్డు పెచ్చులూడి దెబ్బతిన్నాయని ఇటువంటి రోడ్డు కేవలం కాంట్రాక్టర్ల పైసలు అధికారుల కమిషన్ల కోసం వేశారే తప్ప ప్రయాణికుల మేలుకోరే విధంగా లేదని ప్రజలు మండిపడుతున్నారు. నాణ్యత లేకుండా ఇటువంటి రోడ్ల నిర్మాణం వల్లనే అత్యధిక రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నావని, నిన్న జరిగిన వెలుతుర్లపల్లి క్రాస్ ప్రమాదం కూడా నాణ్యత లేని రోడ్డు వల్ల జరిగిందని దెబ్బతిన్న రోడ్డు చూడక యువకుడు మృత్యువాత పడ్డాడని ప్రజలు విమర్శిస్తున్నారు. కాసుల కోసం కక్కుర్తి పడుతూ అధికారులు అడ్డదిడ్డంగా పనులు చేయిస్తూ మనుషుల మరణాలకు కారణం అవుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పులుకుర్తి గ్రామంలో నువ్వుల పంపిణి

దామెర,ఫిబ్రవరి 6 ప్రభాత వార్త



దామెర మండలంలోని పులుకుర్తి గ్రామంలో వ్యవసాయ కళాశాల వరంగల్ వారు మరియు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కళాశాల దత్తత గ్రామం అయిన పులుకుర్తి గ్రామంలో 10 ఎకరాలకు నువ్వుల విత్తనాలు ఉచితంగా పది మంది రైతులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ శివకృష్ణ , ప్రొఫెసర్ నరేంద్ర మరియు రైతులు, గ్రామ మాజీ ఉపసర్పంచ్ పెంచాల రాజు,కాశెట్టి లక్ష్మణ్, గోపు సతీష్, సముద్రాల రాజు, భూతం యుగేందర్ మరియు ఏఈఓ రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

## బిఆర్ఎస్‌లోకి చేరిన కాంగ్రెస్ నాయకుడు

పరకాల ఫిబ్రవరి 6 (ప్రభాత వార్త)



పరకాల మున్సిపాలిటీ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. పరకాల మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఒంటేరు బాబు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిసమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి ఒంటేరు బాబు కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ధర్మారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నమ్మకంతోనే తాను బిఆర్ఎస్‌లో చేరినట్లు ఒంటేరు బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర సమావేశంలో లేబర్ కోడ్‌లపై తీవ్ర నిరసన

ధర్మసాగర్ ఫిబ్రవరి 6 (ప్రభాతవార్త):




హైదరాబాద్ ఎస్ ఆర్ నగర్ లైబ్రరీ హాల్‌లో బీఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు చంద్రం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్మికులంతా ఏకమై హక్కుల సాధన కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్‌లుగా మార్చడం కార్మికులకు తీవ్ర అన్యాయం అన్నారు.నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేసి కార్మికులు పోరాడి సాధించుకున్న 44 చట్టాలను మళ్లీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.నాలుగు లేబర్ కోడ్‌లు అమలైతే కార్మిక హక్కులు కాలరాయబడతాయని కార్పొరేట్ సంస్థలకు లాభం చేకూరుతుందని ఆయన విమర్శించారు.ఈ కోడ్‌ల రద్దు అంశాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఎన్ఆర్‌కేఎస్ రాష్ట్ర నాయకులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాందారిపేటలో జాగృతి పోలీస్ కళా బృందం అవగాహన ప్రదర్శన.

శాయంపేట, ఫిబ్రవరి 6,( ప్రభాతవార్త)



వరంగల్ నగర పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్( ఐపీఎస్ )ఆదేశాల మేరకు జాగృతి పోలీస్ కళా బృందం శాయంపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మాందారిపేట గ్రామంలో గురువారం అవగాహన ప్రదర్శన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గంజాయి, డ్రగ్స్, గుట్కా వంటి మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, గంజాయి అమ్మకం లేదా సేవనంపై సమాచారం కోసం 8712584473 నంబర్‌కు ఫోన్ చేయాలని వివరించారు. అలాగే మూఢనమ్మకాలు, చదువు ప్రాముఖ్యత, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాహాలు, బాల కార్మికులు, డయల్-100, సీసీటీవీ కెమెరాల అవసరం, వృద్ధాప్యంలో తల్లిదండ్రులను మంచిగా చూసుకోవడం వంటి అంశాలపై పాటలు, మ్యాజిక్ షో ద్వారా అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్స్‌పై నాటిక ద్వారా 1930 సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో శాయంపేట ఎస్ఐ జక్కుల పరమేశ్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఉమెన్ ఏఎస్సై నాగమణి, కానిస్టేబుల్స్, హోంగార్డ్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ ను ఢీకొని ఒకరి మృతి

వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త ఫిబ్రవరి 6 :



ట్రాక్టర్ వెనుక భాగాన ద్విచక్ర వాహనం తో బలంగా ఢీ కొనడంతో ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని వెల్తుర్లపల్లి క్రాస్ వద్ద జరిగింది. ఎస్సై చల్ల రాజు తెలిపిన వివరాల ప్రకారం ...గణపురం మండలం మైలారం గ్రామానికి చెందిన బండి రాజు, నిఖిల్, ఇండ్ల సుమన్, రేవూరి రాకేష్, నలుగురు కలిసి గురువారం వెంకటాపూర్ మండలం చెంచు కాలనీలోని ఓ శుభకార్యానికి హాజరై తిరుగు ప్రయాణంలో రాత్రి 8 గంటల సమయంలో ద్విచక్ర వాహనం మీద వెళుతుండగా ట్రాక్టర్ వెనుక భాగంలో బలంగా ఢీకొనడంతో బండి రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. నిఖిల్, సుమన్, రాకేష్, లకు గాయాలు కాగా గ్రామస్తులు 108 సిబ్బందికి సమాచారం ఇచ్చి ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజు తండ్రి భద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చల్ల రాజు తెలిపారు.




# నేను వచ్చాను.. మీ ఆటలు సాగవు

- -వార్డు ప్రజలను నా గుండెల్లో పెట్టి చూసుకుంటా
- -ఎన్నికల్లో ప్రజలందరు అండగా నిలువాలి
- -నా గెలుపును ఎవ్వరు ఆపలేరు
- -17వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి మూడు బాలు

**మహబూబాబాద్ ప్రతినిధి,ప్రభాతవార్త:**



మహబూబాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని 17వ వార్డు కేటీఆర్ నగర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మూడు బాలునాయక్ సిపిఎం మద్దతుతో విస్తృతంగా పర్యటించారు. ఓటర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటి ప్రచారం నిర్వహించి వార్డులోని ప్రతి ఓటరును పలుకరించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ ప్రజలు ధైర్యంగా ఉండి ఓటు వేయాలని మీకు నేను అండగా ఉంటానని ఎవరికి భయపడేది లేదన్నారు. నేను వచ్చాను మీరు ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ధైర్యంగా మీ ఓటును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎలాంటి పదవి లేకున్నా అనేక మంది బీద ప్రజలకు అండగా ఉండి సహాయ సహకారాలు అందించానన్నారు. 17వ వార్డులో నన్ను వెయ్యి ఓట్ల మెజార్టీతో గెలిపించాలని అభ్యరించారు. మీరు నన్ను ఆదరించి నన్ను కౌన్సిలర్గా గెలిపిస్తే ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ ఆశీర్వాదంతో చైర్మన్గా నియామకమై 17వ వార్డుకు అధిక నిధులు కేటాయించి వార్డును అ భి వృ ద్ధి ప థం లో తీసుకెళ్తానని హామి ఇచ్చారు. మీ ఇంట్లో సభ్యునిగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసే బాధ్యత తీసుకుంటానని అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని చిత్తుగా ఓడించిన ఘనత ప్రజలదేనని ఇప్పుడు కూడా మున్సిపల్ ఎన్నికల్లో అదేరీతిలో బిఆర్ఎస్ పార్టీని ఓడించి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని కోరారు. కేటీఆర్ నగర్లో అక్రమాల చిట్ట మొత్తం నాకు తెలుసని వారి అక్రమాలు ఇక సాగవని హెచ్చరించారు. పేదవాళ్ల పొట్ట కొట్టి కొంతమంది నాయకులు ఇక్కడ పెత్తనం చెలాయిస్తున్నారని నేను తలుచుకుంటే వారి సామ్రాజ్యాన్ని కూలగొట్టగం పెద్ద పనే కాదని హెచ్చరించారు. గత పదేండ్ల నుండి 17వ వార్డు ఎలాంటి అభివృ ద్ధికి నోచుకోలేదని తనను ఆదరించి గెలిపిస్తే మహబూ బాబాద్ మున్సిపాలిటిలో 17వ వార్డును అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచుతానని హామి ఇచ్చారు. లింగాల వీరభద్రం, శంకర్, ప్రసాద్, రాజమ్మ, రంజిత్, లింగన్న, భీమా, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 9వ వార్డు అభ్యర్థి సుధామోహన్‌కు శ్రీరామ్ యువసేన మద్దతు

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:**



మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 9వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి కందుకూరి సుధామోహన్‌కు బీసీ కాలనీ శ్రీరామ్ యువసేన, కాలనీవాసులు పూర్తి మద్ధతు ప్రకటించినట్లు వార్డు నాయకులు తెలిపారు. శుక్రవారం బిఆర్ఎస్ నాయకులు నాయిని రంజిత్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధామోహన్ మాట్లాడుతూ వార్డులో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించామని తాను చేసిన సేవలే తనను భారీ మెజార్టీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీసీ కాలనీ ప్రజలు, శ్రీరామ్ యువసేన సభ్యులు తనకు మద్ధతు ప్రకటించినందున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. 9వ వార్డు చాలా వెనుకబడి ఉందని కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపిస్తే వార్డులో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతానని హామి ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత ఆరోగ్య శిబిరం

**వర్ధన్నపేట ఫిబ్రవరి 06 ప్రభాత వార్త**




వర్ధన్నపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల వేదికగా పట్టణ ప్రజలకోసం ఉచిత ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. సామాజిక బాధ్యతలో భాగంగా ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి స్థానిక ప్రజల నుండి విశేష స్పందన లభించింది. శిబిరానికి వచ్చిన ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య సమస్యలపై నిపుణులైన వైద్యులు ఉచితంగా పరీక్షలు నిర్వహించి పరీక్షల అనంతరం అవసరమైన రోగులకు కళాశాల యాజమాన్యం వైద్య బృందం ఉచితంగా మందులను పంపిణీ చేసారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య సూత్రాలు పాటించాలని వర్ధన్నపేట ప్రభుత్వ హాస్పటల్ ఆర్.ఎం.ఓ డా భరత్ ప్రజలకు సూచించారు. ప్రిన్సిపాల్ పోషయ్య, దాత అల్లమనేని మోహన్ రావు, హెల్త్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ కే సంధ్య, డాక్టర్ సిహెచ్ స్నేహలత రెడ్డి, డాక్టర్ ఎం రెడ్డప్ప, డాక్టర్ బి విష్ణుకుమార్, డాక్టర్ ఏ మధుసూదన్ రెడ్డి, డాక్టర్ సంపత్ రెడ్డి, డాక్టర్ ఎన్ శ్రీనివాస్, డాక్టర్ పి సుధారాణి , డాక్టర్ బి శ్వేత, కే జోష్ణ క్లినికల్ పాథాలజీ వాలంటీర్లు వర్ధన్నపేట గవర్నమెంట్ హాస్పిటల్ డాక్టర్లు స్టాఫ్ సర్వోదయ ఎన్జీవో ఆర్గనైజేషన్ సభ్యులు ఏఎన్ఎం సభ్యులు కొత్త తరహాలో మ్యాగ్నెటిక్ తెరపి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సేవకు ప్రతిరూపం నజహత్ షకీల్

**మహబూబాబాద్ టౌన్,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:**



సేవకు ప్రతిరూపమైన 22వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి నజహత్ షకీల్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. శుక్రవారం 22వ వార్డులో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఓటరును పలుకరించి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి అత్యంత మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేశానని తనను కౌన్సిలర్గా ఎన్నుకుంటే మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తానని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఇచ్చిన మాటకు కట్టుబడి ఉంటానని వార్డులో ఉన్న సమస్యలన్ని ఒటిని పరిష్కరిస్తానని తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.



## ప్రచారంలో తిరుగులేని శక్తిగా తిరుపతి

### ఇంటింటి ప్రచారంలో మరింత జనాధరణ

### అనుచరులతో ప్రచారంలో ముందు

**భూపాలపల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ తరపున పోటిలో ఉన్న గ్యాదంగి తిరుపతి ఇంటింటి ప్రచారంలో తిరుగులేనఇ శక్తిగా మారాడు. భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 18వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ తరపున బరిలో నిలిచిన గ్యాదంగి తిరుపతి వార్డులో ఇంటింటి ప్రచారం చేసి ముందున్నాడు.



గెలిపిస్తే కాలనీ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తామని ఓటరు మహాశయులను కోరటం జరుగుతున్నది. ఇప్పటికే భూపాలపల్లి మాజీ ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులతో పాటు కాలనీకి చెందిన పలువురు పెద్దలతో కలసి తిరుపతి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఆయనకు వార్డు ఓటర్ల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తున్నది. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే కాలనీకి అన్ని రంగాల్లో ముందుకు తీసుకుపోవుటకు కృషి చేయటం జరుగుతుందని హామీ ఇవ్వటం జరుగుతున్నది. కాలనీకి సేవకునిగా పనిచేయుటకు అవకాశం కల్పించాలని గ్యాదంగి తిరుపతి కోరుచున్నారు.

## ప్రచారంలో సింహంలా దుసుకుపోతున్న గడిపే చక్రపాణి

**భూపాలపల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త**

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలో ఇండిపెండెంట్ అభ్యర్ధిగా పోటిలో నిలిచిన గడిపే చక్రపాణి ప్రచారంలో సింహంలా దుసుకుపోతున్నారు. సింగరేణి ఉద్యోగిగా, ఐఎన్‌టియుసి మైనింగ్ స్టాప్ ఇంచార్జిగా, ఎస్సి, ఎస్టీ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్‌గా గడిపే చక్రపాణికి 28వ వార్డులు ఎక్కువ మంది ఓటర్లతో సన్నిహిత సంబదాలు ఉన్నాయి. స్వతహాగా సింగరేణిలో స్థిరపడిన గడిపే చక్రపాణి పోటీ పట్ల కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రచారంకు వందలాదిగా తరలివస్తున్నారు. ఏ పార్టీ కాకుండా ఇండిపెండెంట్‌గా బరిలో ఉన్న చక్రపాణి ఇతర పార్టీలకు దడ పుట్టిస్తున్నాడు. తోటి ఉద్యోగులకు, మహిళలు, ఎస్సి, ఎస్టీ అసోసియేషన్ వ్యవస్థాపక అద్యక్షులు ఎంవి రావు పర్యవేక్షణలో బ్రాంచీ కార్యదర్శి మండల శ్రీనివాస్, ఇతర సీనియర్ నాయకుల సహకారంతో ప్రచారంలో దుసుకు పోతున్నాడు. గెలుపు లక్ష్యంగా ప్రచారం సాగిస్తున్నాడు. తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తే కాలనీ సమస్యల పరిష్కారంకు కృషి చేస్తామని హామీ ఇవ్వటం జరుగుతున్నది.



# వర్ధన్నపేటలో కాంగ్రెస్ హవా నడుస్తుంది

**ప్రజల పక్షాన నిలబడే ఏకైక పార్టీ కాంగ్రెస్**

**వర్ధన్నపేటను రాష్ట్రానికే**

**ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతాం**

**వర్ధన్నపేటను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

వర్ధన్నపేట ఫిబ్రవరి 6 ప్రభాతవార్త



నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతోందని వర్ధన్నపేటను ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుకు ఆకర్షితులై బీఆర్ఎస్, బీజేపీలకు చెందిన పలువురు కీలక నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. శనివారం టీపీసీసీ నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మాని శేఖర్ రావు ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖులు పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో చైతన్య క్లబ్ మాజీ చైర్మన్ !! కబడ్డీ జోనల్ అధ్యక్షుడు ఎం.డి. షబ్బీర్, మాజీ ఉప సర్పంచ్ కుమారస్వామి, ఎం.డి. అక్బర్, మహమ్మద్ రఫీ, గుడిదల అరుణ్, ఆనందం, రామకృష్ణ, సాత్విక్, ఆసిఫ్ తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ధీమా వ్యక్తం చేశారు. వర్ధన్నపేట పట్టణంలో రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, విద్య, వైద్యం వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నాం. చైతన్య క్లబ్ సభ్యుల చేరికతో పార్టీకి కొత్త శక్తి వచ్చిందని, యువత ఉపాధి, క్రీడల ప్రోత్సాహమే తమ అజెండా అని అన్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో వర్ధన్నపేటలోని 12 వార్డుల్లోనూ కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖాయమని, మున్సిపాలిటీని కైవసం చేసుకుని తీరుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులు, 11వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ఈగ దామోదర్, 1వ వార్డు అభ్యర్థి బెజ్జం పాపరావు, అన్వర్, మన్నే బాబు రావు, మల్లెపాక సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## అక్రమంగా మట్టి తరలిస్తూ నిఘా నేత్రాల కంటబడిరెండు టిప్పర్ లారీలు సీజ్

**ముగ్గురి వ్యక్తులపై కేసు నమోదు**

గీసుగొండ ప్రభాతవార్త .

గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్.ఆర్.ఎస్ పి కాలువ (ప్రభుత్వ భూమి) మట్టి తవ్వి అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేసి, రెండు టిప్పర్ లారీలను సీజ్ చేశారు. 06022026 రోజున ఉదయం 07.00 గం: హెడ్ కానిస్టేబుల్ ఎస్. ప్రభాకర్ సిబ్బందితో కలిసి శ్యాంపేట (ఎస్.ఆర్.ఎస్ పి )కాలువ పరిసరాలలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, అక్రమంగా మట్టి తరలిస్తున్న రెండు టిప్పర్ లారీలను గుర్తించారు. టిప్పర్ ల వద్ద రంగు భరత్ , తీగరాజు పల్లి , కడదూరి రాకేశ్ కుంటపల్లి, మహంకాళి రవి సంగెం అనే ముగ్గురు వ్యక్తులు మట్టి తరలింపుకు ఎలాంటి అనుమతి పత్రాలు చూపించక పోవడంతో, రెండు టిప్పర్లను , ముగ్గురి నిందితులను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి కేసు నమోదు చేశామని ఇన్స్పెక్టర్ విశ్వేశ్వర్ తెలిపారు.



## రాధ గెలుపు కోసం ఎమ్మెల్యే ప్రచారం

భూపాలపల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త

భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 26వ వార్డు నుండి ఓరుగంటి రాధ ఐలయ్య బరిలో నిలిచి ప్రచారంలో ముందున్నారు. ఓరుగంటి రాధ ఐలయ్యలను 26వ వార్డు నుండి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం బలపరచగా గెలుపు కోసం భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర



సత్యనారాయణరావు ప్రచారం నిర్వహించారు. కాలనీలోని ప్రధాన రహదారులలో మీటింగ్ నిర్వహించి ఓరుగంటి రాధను గెలిపించి అభివృద్ధికి నాంది పలకాలని కోరారు. రాధ గెలుపుతో కాలనీ మరింత అభివృద్ధి దిశగా పయనించటం ఖాయమని వెల్లడించారు. 26వ వార్డులో జరిగిన ప్రచారంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి, జిల్లా కాంగ్రేస్ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు కొరిమి రాజ్‌కుమార్, బందు సాయిలు, ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మదుకర్‌రెడ్డి, ఏఐటియుసి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఐఎన్‌టియుసి, ఏఐటియుసి, సీఐటియు నాయకులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

## ప్రధానోపాధ్యాయులు సంపత్ రావు రిటైర్మెంట్ ఫంక్షన్ కు హాజరైన ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి

గీసుగొండ ప్రభాతవార్త.



గీసుగొండ మండలంలోని జెడ్పిహెచ్ఎస్ శాయంపేట హెడ్మాస్టర్ సంపత్ రావు రిటైర్మెంట్ సందర్భంగా ఏర్పాటుచేసిన విందుకు ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి హాజరైనారు.వారు మాట్లాడుతూ నేను ఇదే పాఠశాల నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా, ఎమ్మెల్సీగా ఎన్నికైనందుకు ఇక్కడ ఉపాధ్యాయ బృందానికి గ్రామస్తులకు ఎంతో రుణపడి ఉంటాను అని అన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో కొనసాగుతున్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష పెట్టడం చాలా ఇబ్బందిగా ఉంది అని దానిని రద్దు పరచాలని ఢిల్లీలో నిరసన తెలియజేసి సంపత్ రావు మీద ఉన్న అభిమానంతో ఇక్కడికి వచ్చానని అన్నారు. ప్రభుత్వం ఉపాధ్యాయులు దాచుకున్న డబ్బులు టీఎస్, ఎల్ఐసి, జిపిఎఫ్ నిధులు రిటైర్మెంట్ రోజే అందజేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాను. అదేవిధంగా సంపత్ రావు ప్రధానోపాధ్యాయ వృత్తికే వన్నెతెచ్చారనికొనియాడారు . ఖిఎం ఈ ఓఖి ఎస్ .రవీందర్, వరంగల్ జిల్లా పి ఆర్ టి యు అధ్యక్షులు రవీందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి , హనుమకొండ జిల్లా అధ్యక్షులు మందల తిరుపతి రెడ్డి , ప్రధాన కార్యదర్శి పలిత శ్రీహరి , పిఆర్టియు ముఖ్య నాయకులు గఫార్ ,ఎడ్ల ఉపేందర్ రెడ్డి, గీసుగొండ మండల పిఆర్టియు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ వెంకటేశ్వర్లు ,కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## టిఫిన్ సెంటర్స్ ఓనర్స్ అసోసియేషన్ ఏర్పాటు

**కందికొండ జనార్దన్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఎన్నిక**

వరంగల్ సిటీ ఫిబ్రవరి 6 ప్రభాతావార్త



వరంగల్ అండర్ రైల్వే గేటు ప్రాంతంలోని శంభునిపేట, రంగశాయిపేట హోటల్ యజమానులు టిఫిన్ సెంటర్స్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. శుక్రవారం శంభు నిపేట కార్యసిద్ధి హనుమాన్ దేవాలయలో కందికొండ జనార్దన్ ఆధ్వర్యంలో హోటల్ యజమానులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలు విషయాలను చర్చించి టిఫిన్ సెంటర్స్ యజమానులు కలిసి ఆసిసియేషన్ ఏర్పాటు చేయాలనీ నిర్ణయించుకున్నారు. ఇందులో భాగంగా టిఫిన్ సెంటర్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షడిగా కందికొండ జనార్దన్, ప్రధాన కార్యదర్శి చాపల నాగరాజు, కోశాధికారి కుసుమ రాజసమ్మయ్య, ఉపాధ్యక్షురాలు గోనెల సుజాత, ముఖ్య సలహాదారులుగా వెంకటేశ్వర్ రావు, తోట రాజేందర్, అడప రఘు, ఆర్గనైజర్లుగా ఖాదర్, అనిల్, రమేష్, రాజు, సుమన్, మహేష్, వినయ్, వెంకట్రావు, మహేందర్ ఎన్నికయ్యారు.

## హైమాస్ట్ లైట్లు, సి సి కెమెరా లు ఏర్పాటు చేయండి

**నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి**

వరంగల్ సిటీ ఫిబ్రవరి 6 ప్రభాతవార్త

సెకండ్ ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో హైమాస్ట్ లైట్లు సి సి కెమెరా లు ఏర్పాటు చేయాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు మంగళవారం హనుమకొండ బాల సముద్రంలో బల్దియా నిర్వహిస్తున్న సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ లో మేయర్ సందర్శించారు. ఈ సందర్భంగా ట్రాన్స్ ఫర్ స్టేషన్ లో నిర్మిస్తున్న రోడ్డు, కాంపౌండ్ పనులను వాటి లెవెల్స్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సివిల్ పనులను నాణ్యత తో చేపట్టాలని అలాగే ప్లాంటేషన్ పనులను చేపట్టి గ్రీనరీ ఉండేలా చూడాలన్నారు. సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి,ఎం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ లు రవి కుమార్ మహేందర్ మాధవి లత తో పాటు డి ఈ లు రాజ్ కుమార్ కార్తీక్ రెడ్డి ఏ ఈ ఫణి తదితరులు పాల్గొన్నారు.

# సొతుకు రమ గెలుపు కోసం మంత్రి ప్రచారం

భూపాలపల్లి, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 08వ వార్డు నుండి సోతుకు రమ సమ్మయ్య బరిలో నిలిచి ప్రచారంలో ముందున్నారు. సొతుకు రమ సమ్మయ్యలను 08వ వార్డు నుండి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం బలపరచగా గెలుపు కోసం తెలంగాణ ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు ప్రచారం నిర్వహించారు. కాలనీలోని ప్రధాన రహదారులలో మీటింగ్ నిర్వహించి ఓరుగంటి రాధను గెలిపించి అభివృద్ధికి నాంది పలకాలని కోరారు. రాధ గెలుపుతో కాలనీ మరింత అభివృద్ధి దిశగా పయనించటం ఖాయమని వెల్లడించారు. 08వ వార్డులో జరిగిన ప్రచారంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్‌రెడ్డి, జిల్లా కాంగ్రేస్ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు కొరిమి



రాజ్‌కుమార్, బందు సాయిలు, ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బేతెల్లి మదుకర్‌రెడ్డి, ఏఐటియుసి బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఐఎన్‌టియుసి, ఏఐటియుసి, సీఐటియు నాయకులు పెద్ద ఎత్తున పాల్గోన్నారు.

# ఎన్నికల్లో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం

**- పోలింగ్‌బూత్‌ను మైక్రో అబ్జర్వర్లు నిశితంగా పరిశీలించాలి**

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా, పారదర్శకంగా జరగడంలో మైక్రో అబ్జర్వర్లు అత్యంత కీలక పాత్ర పోషిస్తారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో మైక్రో అబ్జర్వర్‌లకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమానికి జనరల్ అబ్జర్వర్ నర్సింహారెడ్డి, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ హాజరై వారికి పలుసూచనలను తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లాఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ బూత్‌లో జరిగే మొత్తం ప్రక్రియను మైక్రో అబ్జర్వర్ నిశితంగా పరిశీలించాలాన్నారు. పోలింగ్‌స్టేషన్‌లో జరిగే ప్రతి ప్రక్రియను మైక్రో ఆబ్జర్వర్లు క్షుణ్ణంగా గమనించి, ఎటువంటి జోక్యం చేయకుండా వాస్తవ పరిస్థితులను నిష్పక్షపాతంగా నివేదించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. పోలింగ్‌స్టేషన్ వెలుపల, లోపల చేపట్టే ఏర్పాట్లు, శాంతిభద్రతల పరిరక్షణ, పోలింగ్ స్టేషన్ పరిసరాల్లో 100మీటర్ల పరిధిలో ప్రచార నిషేధం, ఓటరు స్లిప్పుల పంపిణీకి సంబంధించిన నిబంధనలు, పోలింగ్ ఏజెంట్ల కూర్చునే క్రమం వంటి అంశాలపై మైక్రో ఆబ్జర్వర్లు పూర్తిఅవగాహన కలిగి ఉండాలని సూచించారు. బ్యాలెట్ బాక్స్ సిద్ధం చేయడం నుంచి పోలింగ్ ముగింపు వరకు ప్రిసైడింగ్ ఆఫీసర్ ఎన్నికల నియమావళి ప్రకారం విధులు నిర్వర్తిస్తున్నాడో లేదో గమనించాల్సిన బాధ్యత మైక్రో ఆబ్జర్వర్లదేనని తెలిపారు. ఓటర్ల గుర్తింపు, చాలెంజ్డ్ ఓట్లు, టెండర్డ్ ఓట్లు, అంధులు, వికలాంగ ఓటర్లకు కల్పించే సౌకర్యాలు చట్టబద్ధంగా అమలవుతున్నాయా అనే అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. పోలింగ్ ముగింపు సమయంలో బ్యాలెట్ బాక్స్‌ల సీలింగ్, బ్యాలెట్ పేపర్ అకౌంట్ తయారీ, రూల్స్ ప్రకారం ప్యాకెట్ల సీలింగ్, ప్రిసైడింగ్ ఆఫీసర్ డైరీ నిర్వహణ వంటి ప్రక్రియలు సక్రమంగా జరిగాయా లేదా అన్నదాన్ని మైక్రో ఆబ్జర్వర్లు నిర్ధారించాలని తెలిపారు. మైక్రో ఆబ్జర్వర్లు పోలింగ్ ప్రక్రియలో ఎటువంటి జోక్యం చేయకుండా, తాము గమనించిన లోపాలు లేదా ముఖ్య సంఘటనలను ఖచ్చితంగా నివేదిక రూపంలో సమర్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. అలా చేయడం ద్వారా మునిసిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, న్యాయసమ్మతంగా నిర్వహించడానికి తోడ్పాటు లభిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. జనరల్ అబ్జర్వర్ నర్సింహారెడ్డి మాట్లాడుతూ పారదర్శకంగా ఎన్నికలు జరిగేల చూడాలని ఎన్నికల నిర్వహణలో మైక్రోఅబ్జర్వర్ల పాత్ర చాలా కీలకమన్నారు. చెక్‌లిస్ట్ ప్రకారం బ్యాలెట్ పేపర్‌లు, మెటీరియల్ తదితరవి అన్ని ఉన్నాయా, లెవా అని చూసుకోవాలన్నారు. పోలింగ్ ప్రారంభం అవడానికి ముందే ఖాళీగా ఉన్న బ్యాలెట్ బాక్స్‌లను, ఓటరు లిస్ట్‌ను ఏజెంట్‌లకు చూపించాలన్నారు. చాలెంజ్, టెండర్ ఓటు మీద జనరల్ అబ్జర్వర్, మైక్రో అబ్జర్వర్ లకు వివరించి జాగ్రత్తగా వ్యవహారించాలన్నారు. పోలింగ్ బూత్‌వద్ద ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుందో లేదో గమనించాలని, పోలింగ్ సరళిపై నివేదికలను సమర్పించాలన్నారుమైక్రో ఆబ్జర్వర్లకు అవసరమైన శిక్షణ, అవగాహనను మాస్టర్ ట్రైనర్ మెరుగు రామరాజు అందించినట్లు తెలిపారు.

# పోస్టల్ బ్యాలెట్ సౌకర్యకేంద్రాల ఏర్పాటు



**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

జనగామ టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

మున్సిపాలిటీ ఎన్నికలు - 2026 సందర్భంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునేందుకు ప్రత్యేక పోస్టల్ బ్యాలెట్ సౌకర్య కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ మున్సిపాలిటీ, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ఓటర్లుగా ఉన్న ఎన్నికల విధుల్లో పాల్గొనే అధికారులు (పీఓ/ఏపీఓ/పీఓపీ, ఆర్ఓ/ఏఆర్ఓ, జోనల్ అధికారులు తదితరులు) క్రింది వివరాల ప్రకారం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ సౌకర్య (ఫెసిలిటేషన్) కేంద్రాలకు హాజరై తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు.

**- పోస్టల్ బ్యాలెట్ సౌకర్యకేంద్రాల వివరాలు**

పోస్టల్ బ్యాలెట్ సౌకర్య కేంద్రాలలో ఈనెల 8వ తేదీ ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు జనగామ మున్సిపాలిటీ ఓటర్లు జనగామ మున్సిపల్ కార్యాలయం, స్టేషన్‌ఘన్‌పూర్ మున్సిపాలిటీ ఓటర్లు స్టేషన్‌ఘన్‌పూర్‌లోని రైతువేదికలో ఏర్పాటుచేసినట్లు తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులు తమ ఎన్నికల విధి ఆర్డర్, ఓటర్ ఐడికార్డు ఫారం14 (పోస్టల్ బ్యాలెట్ కోసం రిక్విజిషన్)తో సంబంధిత సౌకర్య కేంద్రానికి హాజరుకావాలి. అక్కడే పోస్టల్ బ్యాలెట్లు జారీ చేస్తారని, అధికారులు సౌకర్య కేంద్రంలోనే వెంటనే ఓటు వేసి, సంతకం చేసిన ప్రకటనతో పాటు పోస్టల్ బ్యాలెట్‌ను అదేరోజు అదే కేంద్రంలో సమర్పించవలసిందిగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తెలిపారు. -

## వార్డు అభివృద్ధే సంకల్పంతో.. సేవే లక్ష్యంగా జైన రమేష్

**- 27వ వార్డులో జోరుగా బీఆర్ఎస్ ప్రచార హోరు**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



జనగామ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా 27వ వార్డులో అభివృద్ధి అనే సంకల్పంతో సేవే లక్ష్యంగా జైన రమేష్ ప్రచార హోరును ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా శుక్రవారం ప్రచార కార్యక్రమంలో భాగంగా పాతబీట్ బజార్‌లో ప్రతీ షాపులోని వారిని కలిసి కారు గుర్తుకు ఓటువేసి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థి జైన రమేష్ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యాభ్యాసం చేసిన తాను సమాజసేవను జీవితలక్ష్యంగా చేసుకుని నిరంతరం ప్రజల మధ్య ఉంటూ ప్రజాసేవే లక్ష్యంగా ఉంటూ కరోనా విపత్తు సమయంలో కూడా అనేక మంది నిరుపేదలకు నిత్యావసర సరుకులు అందించినట్లు తెలియచేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు, క్రీడాసామాగ్రితోపాటు పాఠశాలలకు అవసరమైన సామాగ్రిని కూడా అందించాని తెలిపారు. అలాగే అనేక ఉచిత శిబిరాలు నిర్వహించడం మందులు పంపిణీ చేయడం లాంటి సహాయసహాకారాలు అందించానని, అదే సేవాభావంతో 27వ వార్డులోని ప్రజలందరికి కూడా ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ నిత్యం వార్డులోని సమస్యలను పరిష్కరిస్తు ఉంటానని, ప్రభుత్వ పథకాలు అందరికి అందేవిధంగా కృషిచేస్తానని, వార్డు అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని తెలియచేశారు. వార్డు ప్రజలు సేవేలక్ష్యంగా ఉండే తనకు బీఆర్ఎస్‌పార్టీ కేటాయించిన కారుగుర్తుకు ఓటువేసి భారీ మెజార్టీతో గెలుపును అందించాల్సిందిగా జైన రమేష్ ఓటర్లను ఓటు అభ్యర్థించారు. ప్రచార కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, యువజన విభాగం, మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని ఉత్సాహంగా ప్రచారం నిర్వహించారు.

## ఎల్లమ్మ ఆలయంలో నాగుపాము

బచ్చన్నపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

బచ్చన్నపేట మండలం కట్కూరు గ్రామంలోని ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం నాగుపాము దర్శనమిచ్చింది. ఆలయం వెనుకభాగన ఉన్న శివయ్య విగ్రహం వెనుక మెడపై ఉంది. కాగా, భక్తులు నాగుపామును



వెల్లగొట్టేందుకు ఎంత ప్రయత్నాలు చేసినాకూడా అది అక్కడినుంచి వెళ్లలేదు. ఈసందర్భంగా గ్రామస్తులు ఎల్లమ్మతల్లి వచ్చిందని వారి అభిప్రాయం వ్యక్తంచేశారు.

# జనగామ వార్త



## ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్సాహం



జనగామ టౌన్, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోకూడా రాణించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా సూచించారు. సీఎం కప్‌లో భాగంగా శుక్రవారం స్థానిక ధర్మకంచ మినీస్టేడియంలో ఏర్పాటు చేసిన జనగామ నియోజకవర్గస్థాయి పోటీలకు కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలను తమ దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగే పోటిల్లో జిల్లా నుండి వెళ్లే క్రీడాకారులు తమ ప్రతిభను చూపించి చాలా మెడల్స్ జిల్లాకి వచ్చేలా ఆడి జిల్లా ఖ్యాతిని రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఇనుమడింపజేయాలన్నారు. విద్యార్థుల ఫిటినెస్ ప్రకారం పాఠశాలలో ఉన్న పిఈటిలు క్రీడలలో వారు రాణించేలా తగుశిక్షణని ఇవ్వాలన్నారు. సమయాన్ని వృధా చేయకుండా సెలవులు వచ్చినప్పుడు విద్యార్థులు వారికి ఇష్టం ఉన్న క్రీడలకు సంబందించిన కొత్త కొత్త విషయాలు నేర్చుకోవాలన్నారు. పోటిల్లో ఓడిపోతే నిరాశ చెందకుండా మరింత కసితో ముందుకు పోవాలన్నారు. అనంతరం పోటిల్లో పాల్గొంటున్న క్రీడాకారులను కలెక్టర్ పరిచయం చేసుకొని క్రీడలను ఆడి వారిలో ఉత్తేజాన్ని కలిగించారు. ఈకార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడలశాఖ అధికారి(ఇంచార్జి) కోదండ రాములు, తహసీల్దార్, నియోజకవర్గ ఎంపీడీఓలు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బంది రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా జనరల్ అబ్జర్వర్ నర్సింహారెడ్డి సమక్షంలో శుక్రవారం నిర్వహించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హల్ లో ఎన్నికలసంఘం నిబంధనలను అనుసరిస్తూ ర్యాండమైజేషన్ ప్రక్రియని నిర్వహించారు. ఈ ప్రక్రియను కలెక్టర్, అబ్జర్వర్ నిశితంగా పరిశీలించారు. మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్న జనగామ, స్టేషన్‌ఘనపూర్ మున్సిపాలిటీలకు సంబంధించి ఎన్నికల పోలింగ్ విధులు నిర్వర్తించే ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులు, ఓ.పీ.ఓలను ర్యాండమైజేషన్ ద్వారా కేటాయించారు. జనగామ మున్సిపాలిటీ కి సంబందించి 80 పీఓ, 80 ఏపీఓ, 240 ఓపీఓలు, స్టేషన్‌ఘనపూర్‌కి సంబందించి 44 పీఓ, 44ఏపీఓ, 132పీఓపీలను ర్యాండమైజేషన్ ద్వారా నియమించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్, నోడల్ అధికారి హోసింగ్ పీడీమాతృనాయక్ పాల్గొన్నారు.

## రఘునాథపల్లి సర్పంచ్‌కు ఘన సన్మానం

రఘునాథపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

రఘునాథపల్లి మండలపరిషత్ ప్రాథమిక పాఠశాల రఘునాథపల్లి ప్రధానోపాధ్యాయురాలు సిబ్బంది ఆధ్వర్యంలో నూతన సర్పంచ్ బొల్లం ఉమారాణి ని శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఎం.పద్మజ ఉపాధ్యాయులు పాఠశాల పనితీరు, విద్యార్థుల అభివృద్ధి అవసరాల గురించి చర్చించగా, సర్పంచ్ సానుకూలంగా స్పందించి పాఠశాల అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బొల్లం రాజీవ్, సి.ఆర్.పి కనకయ్య, ఉపాధ్యాయులు జానకి, కవిత, విజయరాణి, కల్పన, అంగన్‌వాడీ టీచర్ రేణుక ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# మద్ది మేడారం జాతరకు పోటెత్తుతున్న భక్తజనం

**నల్లబెల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

మండలంలోని నాగరాజు పల్లె శివారు మద్ది మేడారం జాతరకు తిరుగువారం సందర్భంగా సమ్మక్క సారలమ్మను దర్శించుకునేందుకు గత మూడు రోజులుగా భక్తులు పోటెత్తుతున్నారు. వనదేవతలైన సమ్మక్క సారలములకు జంపన్న పగిడిద్దరాజు గోవిందరాజులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వనదేవతలకు ఇష్టమైన బంగారం (బెల్లం) సమర్పించడంతోపాటు కానుకలను పట్టు వస్త్రాలను ఒడిబియ్యాన్ని జాతర పూజారులు దురిశెట్టి నాగరాజు, హరికృష్ణ, హర్షవర్ధన్, సమ్మక్క, లకు భక్తులు అందజేశారు. అనంతరం దర్శనానికి వచ్చిన భక్తులకు జాతర పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేపట్టారు. వన దేవతల దర్శనం కోసం



స్థానిక భక్తులే కాక పరిసర గ్రామాల భక్తులు వివిధ శాఖల అధికారులు పాల్గొని తమ మొక్కలను సమర్పించారు. శివసత్తుల పూనకాలతో మద్ది మేడారం జాతర ప్రాంగణం మారుమోగింది. అధికారులకు ప్రసాద వితర మద్ది మేడారం జాతర అంగరంగ వైభవంగా నిర్వహించి జాతర కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసినందుకుగాను నల్లబెల్లి మండల తాసిల్దార్ ముప్పు కృష్ణ ఎస్ ఐ వి గోవర్ధన్ లకు మద్ది మేడారం జాతర పూజారులు దురిశెట్టి నాగరాజు హరికృష్ణ లు వనదేవతల ప్రసాదం (బెల్లం) తోపాటు సమ్మక్క సారలమ్మల ప్రతిమలను అందజేశారు. అనంతరం పూజారి నాగరాజు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు. ప్రజా ప్రతినిధులు. భక్తుల సహాయ సహకారాలతో మద్ది మేడారం జాతర విజయవంతమైందని సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా సమ్మక్క సారలమ్మ వనదేవతల దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుతూ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతర చైర్మన్ పబ్బు రాజేష్, నాగరాజు పల్లె సర్పంచ్ ఎరుకల లలిత రఘున తదితరులున్నారు.

# గోదావరి జలాలకు కాంగ్రెస్ పూజలు హాస్యాస్పదం

**నల్లబెల్లి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

గోదావరి జలాలకు కాంగ్రెస్ నాయకులు పూజలు చేయడం హాస్యాస్పదమని మండలంలోని గోవిందాపూర్ సర్పంచ్ సపావట్ కవిత దేవునాయక్ పేర్కొన్నారు. శుక్రవారం మండలానికి గోదావరి జలాలు తరలివచ్చే మానిసింగ్‌తండా మేయిన్ కెనాల్ వద్ద సర్పంచ్ కవితతో పాటు రైతులు నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రస్తుత నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నాడు ఏడు గ్రామాలతో పాటు వేలది సాగు భూములను ముంపుకు గురి చేసేందుకు ప్రయత్నించి రంగాయ చెరువు ప్రాజెక్టు నిర్మాణానికి ఒడిగట్టిన సంగతి మండల ప్రజలకు తెలిసిందే అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అండతో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మండలంలోని ఏజెన్సీ గ్రామాల రైతుల విన్నపం మేరకు ముంపును నివారించి ప్రాజెక్టు నిర్మాణం చేసి ఈ ప్రాంతం సస్యశ్యామలంగా ఉండేవిధంగా ఏర్పాటు చేశారన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లి, ఖానాపురం, నర్సంపేట,



చెన్నారావుపేట మండలాలను సాగునీటికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా సస్యశ్యామలం చేయడమే ధ్యేయంగా రిటైర్డ్ ఇంజనీర్లతో ప్రత్యేక సర్వే చేపట్టి గోదావరి జలాలను తరలించేందుకు ప్రణాళికలు రూపొందించి తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి నాడే తీసుకెళ్లినట్లు ఆమె గుర్తు చేశారు. నాడు తక్షణమే 305 కోట్లు విడుదల చేసి రామప్ప వద్ద పంప్ హౌజ్ ఏర్పాటు చేసి రెండు పైప్‌లైన్ల ద్వారా రంగాయ చెరువు, పాఖాల మదన్నపేట చెరువులకు గోదావరి జలాలతో నింపి బీడు భూములను సైతం సస్యశ్యామలం చేసిన ఘనత మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. అయినప్పటికి ఎమ్మెల్యేగా మరోమారు గెలుపొందిన దొంతి మాధవరెడ్డి వేలాది ఎకరాలతో పాటు ఈ ప్రాంత ఏజెనీ గ్రామాలను ముంపునకు గురి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ఇటీవల ప్రభుత్వానికి నివేదికలు పంపిణ విషయం నియోజకవర్గ ప్రజలకు తెలిసిందే అన్నారు. పోలాపాయికారంగా ఏజెన్సీ గ్రామాలతో పాటు భూములను ముంపునకు గురి చేసేందుకు కుట్రలు చేస్తూనే మరో పక్క ప్రజలను నమ్మించేందుకు తమ నేత తీసుకొచ్చిన గోదావరి జలాల నీటిని కపట ప్రేమ వలకపోస్తూ పూజలు చేయడం హాస్యస్పదమన్నారు. ఎమ్మెల్యే దొంతికి చిత్త శుద్ది ఉంటే నల్లబెల్లి మండల రైతాంగంతో పాటు నియోజకవర్గ రైతులకు గోదావరి జలాలు సమృద్ధిగా అందేందుకు నిలిచిపోయిన కుడి ఎడమ కాల్వల పనులను పూర్తి చేస్తూనే ప్రధాన కాల్వలకు తూములు ఏర్పాటు చేసి అన్ని చెరువులు నింపేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇస్లావత్ రవీందర్, బానోతు వనిత లక్ష్మణ్, అరుణ, శ్రీను, విజయ, నర్సింహా, ప్రేమ్‌కుమార్, సపావట్ స్వరూప, మంగన, స్థానిక బిఆర్ఎస్ నాయకులు మంజిలాల్, నరేష్, శివారెడ్డి, బక్షానాయక్, మంగునాయక్, నర్సింహాచారి, సతీష్, ఉమేష్, ప్రశాంత్‌రెడ్డి, యాకన్నతో పాటు రైతులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే పెద్ది నిర్వాకంతో రూ.15 కోట్లు నష్టం

**నర్సంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నిర్వాకం వల్ల తాము రూ.15 కోట్ల ఆస్తి నష్టపోయామని వెంటనే తమ కుటుంబాన్ని ఆదుకోవాలని బోర్‌వెల్స్ యజమానులు పట్టణంలోని వరంగల్‌రోడ్డు తమ షాపు ముందు టెంట్ వేసుకొని నిరసన తెలిపారు. బాధితులు మోహన్‌రెడ్డి, వెంకటరెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్ది సుదర్శన్‌రెడ్డి సివిల్ సప్లయ్ చైర్మన్‌గా ఉన్న కాలంలో తమను నర్సంపేట పట్టణంతో పాటు డివిజన్‌లోని అన్ని గ్రామాలలో బోర్లు వేయించాడన్నారు. ఈ బోర్లు వేయడం వల్ల పెద్ది సుదర్శన్‌రెడ్డి తాను అభివృద్ధి పనులు చేశానని చెప్పుకుంటూ 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందాడన్నారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన తర్వాత తన చెప్పిన చోట వేల సంఖ్యలో బోర్లు వేశామన్నారు. తమకు డబ్బులు






ఇవ్వమని అడిగినప్పుడల్లా నెల రెండు నెలలు వాయిదాలు పెట్టుకుంటూ దాటవేస్తున్నాడన్నారు. ఎన్ని సార్లు డబ్బులు అడిగినా పట్టించుకోలేదని తీరా 2023 ఎన్నికల్లో ఓడిపోయాడని అయినప్పటికి తమ డబ్బులు ఇవ్వక పోవడం వల్ల తాము కేటీఆర్, హరీష్‌రావుల చుట్టు తిరిగినప్పటికి ఫలితం లేదన్నారు. సుదర్శన్‌రెడ్డి వల్ల తాము అప్పుల పాలు అయ్యామని మ స్వగ్రామమైన మహేశ్వరంలో అప్పుల వాళ్ల బాద భరించలేక ఇంటికి తాలం పెట్టుకున్నామన్నారు. ఆరు నెలల నుంచి షాపు నడవక పోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. ఇట్టి విషయమై ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేస్తామని పోయినా కూడా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నుంచి న్యాయం కావాలని లేకుంటే బీఆర్ఎస్ పార్టీ వసూలు చేసిన వందల కోట్ల పార్టీ ఫండ్ నుంచి తమకు రూ.15 కోట్లు ఇప్పించాలని అదికూడా జరుగకుంటే తమ కుటుంబ సభ్యులమందరం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ ముందు ఆత్మహత్య చేసుకుంటామని హెచ్చరించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

**దుగ్గొండి, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

నాచినపల్లి గ్రామానికి చెందిన కత్తుల లచ్చమ్మ అనారోగ్యంతో రెండు రోజుల క్రితం మృతిచెందగా వారి కుటుంబాన్ని సర్పంచ్ పెండ్యాల రాజు పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ



పరామర్శలో వారితోపాటు ఉపసర్పంచ్ నాగరబోయిన కట్టయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు జంగ రంగారెడ్డి, మాజీ సర్పంచ్ నాతి వెంకటేశ్వర్లు, మన పార్టీ వార్డ్ మెంబర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు అలాగే యాదవ సంఘం నాయకులు ఉన్నారు.

## జంగాలపల్లిలో ఉచిత వైద్య శిబిరం

**నర్సంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



జంగాలపల్లి తండాలో భూక్య చందా ద్వాలిల జ్ఞాపకార్థంగా ఉచిత వైద్య శిబిరం ముత్యాలమ్మ తండా గ్రామపంచాయతీ పరిధిలోని జంగాలపల్లి తండాలో వారి కుమారులు భూక్య వీరన్న, భూక్య దస్రు, డాక్టర్ భూక్య శంకర్‌లు సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ శిబిరం ద్వారా గ్రామస్తులు లబ్ది పొందారు. పుట్టిన ఊరికి ఏదో ఒక రూపంలో తన వంతు సేవ చేయాలనే స్ఫూర్తితో డాక్టర్ భూక్య శంకర్ ఈ కార్యక్రమానికి ముందుండి నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పెద్దలు, నవ భారత్ బంజారా యూత్ అసోసియేషన్ యూత్ సభ్యులు కార్యక్రమ నిర్వాహకులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగాలని పలువురు ఆకాంక్షించారు.

## యువజనోత్సవాలలో బాలాజీ మహిళా డిగ్రీ విద్యార్థినీల ప్రతిభ



**నర్సంపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

ఎన్ఎస్ఎస్ (జాతీయ సేవా పథకం) ఆధ్వర్యంలో గురువారం హన్మకొండల పట్టణంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో జరిగిన యువజనోత్సవాలలో పట్టణంలోని బాలాజీ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి బహుమతులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రామరాజు తెలిపారు. శుక్రవారం అట్టి విద్యార్థులను కళాశాల అధ్యాపక బృందం ఆధ్వర్యంలో అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీలు చదువులతో పాటు క్రీడా, సాంస్కృతిక రంగాల్లో ముందుండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీనివాస్, అధ్యాపకులు సురేష్, రవీందర్, రాజ్‌కుమార్, ప్రవీణ్, యాకేష్, మధు, శేషులు పాలొనగన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు అవగహన సదస్సు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**



మండలం లోని అక్కల్ చెడ గ్రామ పంచాయతీ పరిధిలోని హరియా నాయక్ తండాలో శుక్రవారం సెంటర్ ఫర్ పుపిల్ ఫారెస్ట్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు అవగహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎంపిడిఓ వెంకట సాయి శివానంద్ హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి హామీ పనులను వారికి కేటాయించిన పని దినాలను పూర్తి చేయాలన్నారు. గతంలో ప్రతి కుటుంబానికి 100 రోజుల పని దినాలు ఉండేవని ప్రస్తుతం 125 రోజులకు పెరిగిందని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కక్కెర్ల రజిత, శ్రీను, పంచాయతీ కార్యదర్శి తిప్పని చేరాలు, భూక్య సురేష్, ఫ్రమెన్ ట్రైనర్ సౌదర్య, ఫీల్డ్ ఫెసిలేటర్ బానోత్ వీరన్న, ప్రియాంక సుప్రియ, స్వరూప, గణేష్, కీరు, గ్రామ పెద్దలు పెద్ద వీరు, పోటీయా, ఈర్యా, వీరు, రాజు, శివ, రాజు, ఉపాధి హామీ కూలీలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి కుండ మాయం.. ప్లాస్టిక్ మాయాజాలం

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి6, ప్రభాత వార్త

గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే తాటి చెట్టు నేడు ఒక ప్రమాదకరమైన మార్పుకు సూచికగా మారింది. తాటి చెట్ల పై వేలాడుతున్న ప్లాస్టిక్ సీసాలు కేవలం ఒక ఉదాహరణ మాత్రమే. ఖిసొలభ్యంఖి పేరుతో పెరిగిన ప్లాస్టిక్ వినియోగం, జనాల నిరక్ష ్యంల అటు పర్యావరణానికే కాదు, ఇటు కల్లు తాగే వారి ఆరోగ్యానికి, కుమ్మరి వృత్తికి, అంతిమంగా అన్నం పెట్టె రైతన్నకు తీరని శాపంగా మారుతుంది.

**కుండకు చిల్లు...కుమ్మరికి కన్నీళ్ళు..**

ఈ ప్లాస్టిక్ సంస్కృతి వల్ల మొదటగా బలైంది గ్రామీణ చేతివృత్తులే. ముఖ్యంగా మట్టి కుండలు చేసే కుమ్మరి సోదరుల ఉపాధి దారుణంగా దెబ్బతింది. ఒకప్పుడు కల్లు సీజన్లో వేల సంఖ్యలో లంకలు (మట్టి కుండలు) అమ్ముడుపోయేవి. కానీ, నేడు స్థానాన్ని ప్లాస్టిక్ సీసాలు, డబ్బాలు ఆక్రమించడంతో కుమ్మరి చక్రం ఆగిపోయే పరిస్థితి వచ్చింది. "ప్లాస్టిక్ సీసాలు వచ్చాక, మా మట్టి కుండలను ఎవరూ



అడగట్లేదు. ప్రకృతిని నమ్ముకున్న మా బతుకులు ఇలా రోడ్డున పడ్డాయి" అని కుమ్మరి వృత్తిదారులు కన్నీటి పర్యంతమవుతున్నారు.

**ఆరోగ్యంపై ప్లాస్టిక్ పంజా..**

తాటి కల్లు సహజమైన ఔషధ గుణాలు కలిగిన పానీయం. కానీ దాన్ని ప్లాస్టర్ సీపాల్లో సేకరించడం వల్ల అది విషతుల్యంగా మారుతోందని కల్లు ప్రియులు భయపడుతున్నారు. కల్లులో ఉండే అమ్ల గుణం ప్లాస్టిక్తో రసాయన చర్య జరిపి.. కంటికి కనిపించని ప్రమాదకర రసాయనాలు కల్లులో కలుస్తున్నాయి. "అమృతం లాంటి కల్లును ప్లాస్టిక్ విషంగా మారుస్తోంది. ఇది తాగిన తర్వాత అనారోగ్య సమస్యలు వస్తున్నాయి " అని వినియోగదారులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.

**రైతుల ఆవేదన...పొలాల్లో ప్లాస్టిక్ చిచ్చు..**

రైతుల ఆవేదన కేవలం తాటి చెట్ల నుంచి రాలే సీసాల గురించి కాదు. సమాజంలో పెరిగిన విచ్చల విడి ప్లాస్టిక్ సంస్కృతిపై వారు మండిపడుతున్నారు. నిత్యం మనం వాడి పారేస్తున్న, ప్లాస్టిక్ కవర్లు, వాటర్ బాటిళ్లు ,కూల్ డ్రింక్ సీసాలను జనం నిరక్ష ్యంగా ఎక్కడ పడితే అక్క పడేస్తున్నారు. "గాలికి కొట్టుకొచ్చిన ప్లాస్టిక్ కవర్లు, సీసాలు మా పొలలల్లో, సాగునీటి కాలువల్లో పేరుకు పోతున్నాయి. నాగలి దున్నుతుంటే మట్టికి బదులు ప్లాస్టిక్ పైకి లేస్తోంది. భూమి ఉపిరి ఆడక వంట దిగుబడి తగ్గుతోంది. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలను తిని మా పశువులు ప్రాణాలు విడుస్తున్నాయి. మీ నిరక్ష ్యంల మాకు, మా నేలకు ఉరితాడుగా మారుతోంది." అని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజల్లో మార్పు రావాలి.




## సీఎం టూర్ ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

రేగొండ జనవరి 06 ప్రభాతవార్త :



ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేగొండ మండలం కోడవటంచలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం జరుగుతున్న సీఎం టూర్ ఏర్పాట్లను జిల్లా అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ పరిశీలించారు. ఆలయ పునర్నిర్మాణ పనులతో పాటు, వి విఐపి ల అతిథి గృహాన్ని పరిశీలించారు. రేపటి వరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు ఏర్పాట్ల వివరాలను అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట తాసిల్దార్ శ్వేతారావు ఉన్నారు.

## కోటంచలో ఏర్పాట్లును పరిశీలించిన ఎస్సైలు

రేగొండ జనవరి 06 ప్రభాతవార్త :



ఆదివారం సీఎం రేవంత్ రెడ్డి టూర్ సందర్భంగా వడంచలో జరుగుతున్న పనులను రేగొండ, చిట్యాల ఎస్ఐలు రాజేష్, శ్రావణ్ కుమార్, త్రిలోక్ నాథ్ రెడ్డి లు పరిశీలించారు. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా వాహనాల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. సీఎం వచ్చి వెళ్లేంతవరకు భారీ బందోబస్తు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. హెలికాప్టర్ దిగే స్థలాన్ని పరిశీలించారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పూరేడు గుట్ట మినీ మేడారం జాతర హుండిల లెక్కింపు

**రూ 4 .55 లక్షల ఆదాయం**

చిట్యాల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :



మండలంలోని వెంచరామి, కాల్వ పల్లి గ్రామాల శివారు మానేరు వాగు శివారులో నిర్వహించిన పూరేడు గుట్ట సమ్మక్క సారలమ్మ మినీ మేడారం జాతర, హూండి లను శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఎండోమెంట్ ఈవో మ హేష్, కార్యనిర్వాణాధికారి ప్ర సాద్ ,జాతర కమిటీ చైర్మన్ స్వామి, కమిటీ సభ్యులు పూజారుల ఆధ్వర్యంలో లెక్కించారు. జాతరలో ఏర్పాటు చేసిన నాలుగు హుండిలను లెక్కించగా భక్తులు సమర్పించిన నగదు కానుకలు రూ 4,55 730 నగదు ఆదాయం వచ్చినట్లు వారు తెలిపారు. 1గ్రామ్ గోల్డ్, 73 గ్రాముల వెండి, వచ్చినట్లు పేర్కొన్నారు. హుండీల లెక్కింపు వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతర విజయవంతానికి కృషిచేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, వివిధ శాఖల అధికారులకు, ప్రజలకు, భక్తులకు కమిటీ చైర్మన్ స్వామి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాల్వపల్లి సర్పంచ్ పులి అంజిరెడ్డి, కమిటీ సభ్యులు, పూజారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి ,పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక.

చిట్యాల, (టేకుమట్ల) ఫిబ్రవరి 6 ప్రభాతవార్త:



ఆర్ఎంపి, పి.ఎం.పి వెల్ఫేర్ అసోసియేషన్ మండల కమిటీని ఏకగ్రీవంగా గురువారం ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ గౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జక్కే రవీందర్, ప్రధాన కార్యదర్శిగా బందెల శంకర్, గౌరవ అధ్యక్షుడిగా సుంకరపల్లి భాస్కర్, కోశాధికారిగా పెంట రంజిత్ కుమార్, ఉపాధ్యక్షులుగా దూడం రాజు, సోమ రమేష్, సహాయ కార్యదర్శిగా నూతి శ్రీనివాస్, ముఖ్య సలహాదారులుగా పట్టి మల్లేష్, కార్యక్రమంలో జిల్లా మండల సీనియర్ వైద్య లు పాల్గొన్నారు.

## మహదేవపూర్‌లో 'త్రిలోక్ష' ఫెస్టిసైడ్స్ సీజ్..!

**-రూ.4.34లక్షల విలువైన నిల్వలు నిలిపివేత**

మహదేవపూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



మండలకేంద్రంలోని త్రిలోక్ష పెస్టిసైడ్స్ షాపులో అనధికారిక పురుగు మందుల విక్రయాలు జరుగుతున్నాయన్న సమాచారంతో వ్యవసాయ శాఖ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. నకిలీ క్రిమిసంహారక మందులు అమ్ముతున్నారని స్థానికుల నుండి అందిన ఫిర్యాదుల మేరకు మండల వ్యవసాయ అధికారిణి శ్రీజ ఈ తనిఖీలు చేపట్టారు.

**-రికార్డుల్లో లేని మందుల గుర్తింపు..:**తనిఖీల్లో భాగంగా షాపులోని స్టాక్ రిజిస్టర్లు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు మరియు బిల్ బుక్కులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ క్రమంలో రికార్డుల్లో నమోదు చేయకుండానే కొన్ని రకాల పురుగుమందులను విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న సుమారు రూ. 4,34,000 విలువైన క్రిమిసంహారక మందుల క్రయవిక్రయాలను అధికారులు తక్షణమే నిలిపివేశారు.

**-పూర్తి విచారణ తర్వాతే అనుమతి..:** ఈ సందర్భంగా ఏఓ శ్రీజ మాట్లాడుతూ.. నిబంధనలు అతిక్రమించి వ్యాపారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రస్తుతం సదరు షాపునకు 'స్టాప్ సేల్' ఆర్డర్ జారీ చేశామని, పూర్తిస్థాయి విచారణ పూర్తయ్యే వరకు ఎలాంటి విక్రయాలు జరపకూడదని ఆదేశించారు. రైతులు పురుగుమందులు కొనుగోలు చేసేటప్పుడు తప్పనిసరిగా రసీదులు తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ధర్మేందర్, రచన, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఈపిపై అవగాహన కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ

ఎద్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో ఈనెల 17 నుంచి 27వరకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ కొత్తగా రూపొందించిన జాతీయ విద్యా విధానం అంశంపై ఆన్లైన్ అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. ప్రతాపరెడ్డి ఆవిష్కరించారు. కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రామచంద్రం, డాక్టర్ బొద్దిరెడ్డి రమాదేవి, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ కమ్ సదస్సు కోఆర్డినేటర్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, యూనివర్సిటీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ మమత, డాక్టర్ ఈ సుజాత, డాక్టర్ గిరి ప్రసాద్ పాల్గొన్నారు.

## పాఠశాలకు ఫర్నిచర్ బహుకరణ

మొగుళ్లపల్లి, ఫిబ్రవరి6, ప్రభాత వార్త:

మండలంలోని పెద్ద కోమటీ గ్రామంలో గల యు.పి.యస్ పాఠశాలకు గ్రామ పంచాయతీ పాలకవర్గం రూ. 9 వేల విలువ గల ఫర్నిచర్ మరియు గ్యాస్ పొయ్యి అందిచారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ పాలక వర్గానికి ఉపాధ్యాయురాలు, అంగన్వాడీ టీచర్స్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమములో సర్పంచ్ సప్పిడి ఇందిరా, ఉప సర్పంచ్ గడ్డం రమేష్ గౌడ్, వార్డు మెంబర్స్ దుంద్ర సుమలత, పంచాయతీ కార్యదర్శి ఇంద్రసేన, కారోబార్ దుంద్ర తిరుపతి, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయురాలు, అంగన్వాడీ టీచర్స్,వివో అధ్యక్షురాలు మెరుగు శారద లు పాల్గొన్నారు.



# గుర్రం రామయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించిన

## -సొసైటి మాజీ చైర్మన్ మధుకర్‌రెడ్డి

బయ్యారం,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:



బయ్యారం మండలకేంద్రానికి చెందిన గుర్రం రామయ్య అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న బయ్యారం సొసైటి మాజీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి రామయ్య భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యురాలు కుంజ విజయ, తమ్మిశెట్టి వెంకటపతి, వజ్జ సమత, పొతుగంటి సుమన్, గణేష్, హరినాధ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన ఏటీడిఓ

బయ్యారం,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:



మండలంలోని ఇర్సులాపురం ఆశ్రమ పాఠశాలను ఏటీడీఓ ఆర్.భాస్కర్ రావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆశ్రమ పాఠశాల విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పాఠశాలలో రిజిస్టర్లు, తరగతి గదులు, భోజనంలో నాణ్యత, పరిసరాలను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా భాస్కర్‌రావు మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, నాణ్యమైన విద్య అందించాలని, మెనూ ప్రకారం భోజనం అందించి పిల్లల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత పొందేవిధంగా చూడాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు, వార్డెన్ లాలయ్య, పీడీ వాలు, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

# దొంగల బీభత్సం

## -గుండంరాజుపల్లిలో ఒకేరాత్రి మూడు ఇళ్లలో చోరి

చిన్నగూడూరు,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:

మండలంలోని గుండంరాజుపల్లిలో దొంగలు బీభత్సం సృష్టించారు. గురువారం రాత్రి ఒకేరోజు మూడు ఇళ్లలో చోరికి పాల్పడ్డారు. గ్రామంలోని దురుసోజు శోభన్ ఇంట్లో రూ.పదివేల నగదుతో పాటు 2.5గ్రాములు వెండి, చెలివేరు భద్రమ్మ ఇంట్లో 43వేల నగదుతో పాటు 16వేల విలువైన బంగారు ఆభరణాలు, మూల ప్రభాకర్ రెడ్డి ఇంట్లో 9వేల నగదును ఎత్తుకెళ్లినట్లు బాధితులు తెలుపుతున్నారు. ఒకేరోజు మూడు దొంగతనాలతో గ్రామస్థులు భయభ్రాంతులకు గురవుతున్నారు. సమాచారం తెలుసుకున్న చిన్నగూడూరు ఎస్సై ప్రవీణ్‌కుమార్ సంఘటన ప్రదేశాలను పరిశీలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





# మనస్థాపంతో అనారోగ్యం పాలైన రైతు

గార్ల,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:

జీవో నెంబర్ 98ద్వారా మున్నేరు-పాలేరు లింక్ కెనాల్ కాలువ తన వ్యవసాయ భూమిలోంచి పోతుందని మనస్థాపానికి గురైన మండలంలోని మర్రిగూడెం గ్రామపంచాయతీకి చెందిన రైతు మూడు బాలు ఒక్కసారిగా కుప్పకూలడంతో కుటుంబ సభ్యులు ప్రభుత్వాసుపత్రికి తరలించారని తక్షణమే జీవో 98ని రద్దు చేయాలని జలసాధన కమిటీ కన్వీనర్ గంగావత్ లక్ష్మణ్‌నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆసుపత్రిలో అతన్ని పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌నాయక్ మాట్లాడుతూ జీవో 98ద్వారా వేలాదిమంది రైతుల భూములు పోతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. తక్షణమే మున్నేరు ప్రాజెక్టును నిర్మాణం చేసి గార్ల, బయ్యారం, డోర్నకల్, కంపల్లి, రఘునాథపాలెం, ఖమ్మం అర్బన్ మండలాలకు సాగునీరు, త్రాగునీరు అందించాలన్నారు. ఆయన వెంట జడ సత్యనారాయణ, కందునూరి శ్రీనివాస్, సక్రు, రాధాకృష్ణ, కత్తి సత్యం, చంటి, రవి, హరి పాల్గొన్నారు.

# నాయీ బ్రహ్మాణ ఫెడరేషన్ చైర్మన్‌ను నియమించాలి

గార్ల,ఫిబ్రవరి6,ప్రభాతవార్త:



నాయీ బ్రహ్మణుల ఫెడరేషన్‌ను పాలక మండలిని నియమించి నాయి బ్రహ్మణుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాలని నోపా లీగల్ అడ్వైజర్ జంపాల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నోపా ఆధ్వర్యంలో ముద్రించిన వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాయి బ్రహ్మణుల అభివృద్ధి కోసం 1984లో ఏర్పాటు చేసిన నాయి బ్రహ్మణ ఫెడరేషన్ నిర్వహణలో గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం విఫలం చెందాయని ఆరోపించారు. ప్రతినిత్యం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పాడుపడుతున్నామన్నారు. వృత్తి కులాలను విస్మరిస్తే గత ప్రభుత్వాలకు పట్టిన గతే ఈ ప్రభుత్వానికి పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ నాయి బ్రహ్మణ ఫెడరేషన్‌కు పాలకవర్గం నియమించకపోవడం బాధాకరం అన్నారు. పదవులను పంచుకుంటున్న పాలకవర్గాలు పేద, మధ్యతరగతి వృత్తి కులాల ప్రజలపై సవతితల్లి ప్రేమను కురిపిస్తున్నాయని దుయ్యబట్టారు. సంఘం మండల అధ్యక్షుడు జంపాల సతీష్, నాయకులు వెంకటేష్, రఘురాం, ఉమేష్, విజ్ఞాన్ తదితరులు పాల్గొన్నారు.

# మాచర్ల శిరీష కు శుభాకాంక్షలు

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :



కాకతీయ యూనివర్సిటీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విద్యార్థి మాచర్ల శిరీష యూజీసీ నెట్ జేఆర్ఎఫ్ సాధించినందుకు ఫార్మసీ కళాశాల అధ్యాపకులు ఆచార్య గాదె సమ్మయ్య ప్రిన్సిపాల్ ఆచార్య కృష్ణవేణి కి శుభాకాంక్షలు తెలియజేశారు. మాచర్ల శిరీష ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీ విభాగంలో మాస్టర్ ఆఫ్ ఫార్మసీ పరిశోధనలో ‘సింథసిస్, క్యారక్టరైజేషన్ అండ్ ఫార్మకాలజికల్ ఎవాల్యుయేషన్ ఆఫ్ న్యూ హెటిరోసైక్లిక్ మాలిక్యూల్స్ అంశంపై ఆచార్య గాదే సమ్మయ్య పర్యవేక్షణలో పరిశోధన పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ కళాశాల అధ్యాపకులు ఆచార్య వై. నరసింహారెడ్డి, డా. నాగరాజు, డా.షాహిదా, డా.స్వరూప, ఆచార్య ప్రసాద్ డిప్యూటీ డ్రగ్ కంట్రోలర్ అజ్మీర రామ్ కిషన్ అధ్యాపకులు విద్యార్థులు శిరీషకు శుభాకాంక్షలు తెలిపారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

# మల్లన్న ఆలయ అభివృద్ధికి తోడ్పడండి

## -దేవాదయ ప్రిన్సిపల్ సెక్రటరీకి మద్దులపల్లి సర్పంచ్ సరిత వినతి

మహదేవపూర్, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త



శ్రీకాళేశ్వర మహామందిరం వద్ద మే నెలలో నిర్వహించబోయే సరస్వతి అంత్యపుష్కరాలపై సమీక్ష సమావేశం నిర్వహణకు తెలంగాణ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ శుక్రవారం ఆలయానికి విచ్చేశారు. మద్దులపల్లి సర్పంచ్ ఏల్పుల సరిత, ఉపసర్పంచ్ లచ్చిరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి, గోదావరి ఒడ్డున వెలసిన శ్రీ మల్లన్న ఆలయం అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరు చేయించాలని వినతి పత్రం సమర్పించారు. ఆలయ నిర్మాణానికి దోహదపడాలని కోరారు. డీఐ రమేష్‌కు ఆదేశాలు చేసి వినతి పట్ల సానుకూలంగా స్పందించిన ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ డైరెక్టర్ ఇన్‌చార్జ్ రమేష్‌కుఆలయానికి సంబంధించిన వివరాలు సేకరించాలని ఆదేశించారు. సమస్యలను పరిష్కరించే దిశగా ఆలోచన చేపడతామని హామీ ఇచ్చారు. మద్దులపల్లి సర్పంచ్ సరిత మాట్లాడుతూ..ప్రిన్సిపల్ సెక్రటరీ హామీపై సంతోషం వ్యక్తం చేశారు. ఆలయ అభివృద్ధి గ్రామంలో భక్తుల అవసరాలను తీర్చడమే కాక, స్థానిక ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు.

# ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## వరంగల్ జిల్లా ఆల్ ట్రేడ్ యూనియన్ సంఘాల పిలుపు

వరంగల్ సిటి ఫిబ్రవరి6 ప్రభాతవార్త

ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్స్ నాయకులు పిలుపునిచ్చారు.వరంగల్ ఓంకార్ భవన్లో ఐఎఫ్టుయు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి గన్నారపు రమేష్,ఏఐసిటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి,సిఐటియు జిల్లా కార్యదర్శి అరూర్ కుమారు,ఏఐసిసిటియు జిల్లా కార్యదర్శి అక్కనపల్లి యాదగిరి సమావేశం లో మాట్లాడారు.కేంద్ర రాష్ట్ర కార్మిక సంఘాలు పిలుపులో భాగంగా ఫిబ్రవరి 12న నాలుగు లేబర్ కోడ్స్ రద్దు,వి బి జి రాంజీ గ్రామీణ ఉపాధి హామీ నూతన చట్టాన్ని రద్దు చేయాలని సార్వత్రిక సమ్మె నిర్వహిస్తున్నాయని అన్నారు.నాలుగు లేబర్ కోడ్స్ ను వలన కార్మిక వర్గాన్ని నూతన బానిసత్వంలోకి నెట్టే ప్రయత్నం బిజెపి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులకు నేడు ముప్పు వాటిల్లిందని, పెట్టుబడి దారుల ప్రయోజనాల కోసం వారి సొంత లాభాల కోసం నాలుగు లేబర్ కోడులను అమలుకు తెస్తున్నారని అన్నారు.నాలుగు లేబర్ కోడులను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కాపాడుకోవడం కార్మిక వర్గానికి చాలా అవసరం ఉందన్నారు. ఫిబ్రవరి 12న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో వరంగల్ జిల్లా కార్మిక వర్గం పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సుకు అన్ని కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామిక గొంతులను నొక్కాలని చూడడం దారుణం : పీ డీ ఎస్ యూ

**కొత్తగూడ ఫిబ్రవరి 06 ప్రభాత వార్త :**

ప్రజాస్వామ్యాన్ని 7వ గ్యారెంటీగా ఇస్తానని నమ్మబలికి అక్రమ అరెస్టులను చేపించడమే కాంగ్రెస్ మార్క్ ప్రజాపాలననా అని పీ డీ ఎస్ యు మండల అధ్యక్షులు, కార్యదర్శిలు బి విష్ణు, వినయ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో పిడిఎస్యు మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ మునిసిపాలిటీలో విప్లవ పార్టీ సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పోటీలో ఉండగా ఆకుల పాపన్న 7వ వార్డులో, కామ్రేడ్ ఆకుల అరుణ 24 వ వార్డులో పోటీలో ఉన్నారు. గతంలో 3సార్లు కామ్రేడ్ ఆకుల పాపన్న ఇదే డివిజన్ నుంచి పోటీ చేసి కార్పొరేటర్ గా గెలుపొందారు. ప్రజా సమస్యలపై పోరాడే సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీని గెలిపించాలని విప్లవ విద్యార్థి సంఘం పీ డీ ఎస్ యు తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. నిజామాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జన్నారపు రాజేశ్వర్ మరియు పీ డీ ఎస్ యు నాయకులు గత కొన్ని రోజులుగా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిజామాబాద్ జిల్లా మరియు తెలంగాణ యూనివర్సిటీ పర్యటనకు వస్తున్నారని రాజేశ్వర్ ను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి స్వేచ్ఛగా ఎన్నికల్లో ప్రచారం చేసే హక్కు ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రచారం చేసుకునే హక్కు ఎంత ఉందో రాజేశ్వర్ కు, అదేవిధంగా పీ డీ ఎస్ యు నాయకులకు ప్రజాసంఘాల నాయకులకు అంతే ఉంటుందని కానీ పోలీసులు ఇలా అక్రమంగా అరెస్టు చేసి ప్రజాస్వామిక గొంతులను నొక్కాలని చూడడం దారుణం అన్నారు. అరెస్టు చేసిన రాజేశ్వర్ ను విడుదల చేయాలని పీ డీ ఎస్ యు మహబూబాబాద్ జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు.



# ఆహారపు అలవాట్ల పై అవగాహన పెంచేందుకే ఫుడ్ ఫెస్టివల్

**పరకాల ఫిబ్రవరి 6 (ప్రభాత వార్త)**

విద్యార్థులకు చదువుతోపాటు ఆహార అలవాట్లపై అవగాహన పెంచేందుకే ఫుడ్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నామని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మధు అన్నారు. శుక్రవారం పాఠశాలలో హర్యానా ఫుడ్ ఫెస్టివల్ ను ఘనంగా నిర్వహించారు. వివిధ రాష్ట్రాల విభిన్న సంస్కృతులు పరిచయం చేసే విధానాలు పాఠశాల విద్యార్థులు వేషధారణలతో




ఆకట్టుకున్నారు. 17 రకాల హర్యానా ఫుడ్స్ విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించారు. హర్యానా వేసేదారణతో పాఠశాల విద్యార్థులు ప్రదర్శన లు ఎంతో ఆకట్టుకున్నాయి. హర్యానా భాషలో కవితలు, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మధు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోషకాహారం పై అవగాహన కల్పించడానికి వారిలో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఫుడ్ ఫెస్టివల్ ఒక అద్భుతమైన వేదికని తెలిపారు.ప్రస్తుత కాలంలో విచ్చలవిడిగా కళ్లకు ఆకట్టుకునే, నోటికి రుచిని అందించే విధంగా ఉండే రంగురంగుల ఆహార పదార్థాలు ఆరోగ్యానికి హానిచేస్తాయంటూ ఏ రకమైన ఆహార పదార్థాలను తింటే శరీరంలోని ఏ అవయవానికి ఉపయోగపడుతుందో విద్యార్థినులు వివరించారు. సంప్రదాయ వంటకాలే ఆరోగ్యదాయకం అన్నారు. విద్యార్థులకు జంక్ ఫుడ్ వల్ల కలిగే నష్టాలను ఏ ఆహారంలో ఏ విటమిన్లు ఉంటాయో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం సరళ, ఉపాధ్యాయులు అఫ్రిన్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ గోడ నిర్మాణాని టెంకాయ కొట్టి ప్రారంభించిన సర్పంచ్ స్వప్న విజయ్ నాయక్

**రాయపర్తి ప్రభాతవార్త**

ఫిబ్రవరి 6రాయపర్తి మండల కేంద్రంలోని జతురం తండా గ్రామపంచాయతీ పరిధిలో గ్రామపంచాయతీ గోడను నిర్మించేందుకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన జత రామ్ తండ సర్పంచ్ గుగులోత్ స్వప్న విజయ నాయక్. ఇట్టి కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుగులోతు రవి, వార్డు సభ్యులు, మాజీ సర్పంచ్ కిషన్ నాయక్, యాకూబ్ రవి పాల్గొన్నారు.



# రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా క్యాలెండర్ ఎమ్మార్వో ఎంపీడీవో ఆవిష్కరణ..

**నడికుడ,ఫిబ్రవరి 06(ప్రభత వార్త ):**

మండల కేంద్రంలో తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా 2026 సంవత్సరానికి సంబంధించిన నూతన క్యాలెండర్‌ను ఘనంగా



ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఎమ్మార్వో రాణి , ఎంపీడీవో రామకృష్ణ ముఖ్య అతిథులుగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు మాట్లాడుతూ, రైతుల సమస్యల పరిష్కారం కోసం సమితి నిరంతరం పోరాటం చేస్తుందని, రైతుల సంక్షేమమే లక్ష ్యంగా తమ కార్యాచరణ కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమితి నాయకులు వరికెల కిషన్ రావు బాబురావు, బాబురావు తో పాటు పలువురు రైతులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఓబీసీ సెల్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**రాయపర్తి ప్రభాతవార్త ఫిబ్రవరి**

6రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ మచ్చ లక్షీ ్మనారాయణ, నూతనంగా రాష్ట్ర ఓబీసీ సెల్ అధ్యక్షుడిగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నీ ఎన్నుకున్నందున వారికి శాలువాతో సత్కరించిన ఇల్లంద మాజీ మార్కెట్ చైర్మన్ మచ్చ లక్షీ ్మనారాయణ. రాష్ట్రంలోని వెనుకబడిన కులాలకు సమస్యలు నెరవేర్చాలని కోరుకుంటూ వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించడం జరిగింది.






# అనారోగ్య బాధితులకు ఆర్ధిక సాయం

**గూడూరు, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**

అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న నిరుపేద కుటుంబాల




వారికి మండలంలోని తేజవత్ రాంసింగ్ తండా ప్రాంతానికి చెందిన భూక్య బద్రునాయక్ ఆర్థిక సాయం అందజేశారు. గుండెంగ శివారు సూక్యా తండాకు చెందిన భూక్య భాస్కర్ కుమారుడు, అదేవిధంగా పాపాయిపేట శివారు ధర్మతండకు చెందిన తేజావత్ తిరుపతి కూతురు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రులలో చికిత్స చేయించుకుంటుండగా బద్రు నాయక్ పరామర్శించి ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట రాజారామ్, బాలకుమార్ పాల్గొన్నారు.

# మినీ కంటాత్మకురు జాతరలో హుండీ ఆదాయం రూ. 2,31,981లక్షలు!

**నడికుడ ఫిబ్రవరి 06(ప్రభాతవార్త ):**

శ్రీ సమ్మక్కసారలమ్మ జాతర అనుబంధ జాతరగా పరిగణించే కంటాత్మకురు జాతర ఆదాయం ఇటీవల ముగిసిన ఈ జాతరకు సంబంధించి భక్తులు సమర్పించిన కానుకల శుక్రవారం లెక్కింపు



చేశారు.కంటాత్మకురు సమ్మక్కసారలమ్మ ఆలయ హుండీల ద్వారా ఈసారి రూ. 2,31,981 లక్షల ఆదాయం సమకూరింది. గత జాతరతో పోలిస్తే ఈసారి ఆదాయం నాలుగువేల రూపాయల పైచిలుకు తగ్గడం విశేషం . భక్తులు కేవలం రూపాయిలే కాకుండా విదేశీ కరెన్సీని కూడా మొక్కులుగా చెల్లించారు. ఇందులో హుండీల ద్వారా అమెరికా కరెన్సీ నోటు లభ్యమయ్యాయి. నడికూడ మండలం కంటత్మకూరు గ్రామపంచాయతీ ఆవరణలో ఈ లెక్కింపు ప్రక్రియ జరిగింది. ఈ ఆదాయాన్ని శ్రీ సమ్మక్క సారలమ్మ కమిటీ చైర్మన్ మాడ ధనుంజయ సమక్షంలో లెక్కింపు పూర్తి చేశారు.ఈ జాతరకు భక్తుల తాకిడి తగ్గడం వల్ల రెండేళ్ల క్రితం జరిగిన జాతరలో రూ :2,36796 లక్షల రూపాయలు రాగా ఈ జాతరకు పోలిస్తే ఆదాయం రూ : 2,31981 లో కూడా రూ :4815 నాలుగు వేల ఎనిమిది వందల పదిహేను రూపాయలు రూపాయలు తగ్గాయని చైర్మన్ ధనుంజయ వెల్లడించారు.

# కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం మరో యాదాద్రి

**-రూ.12కోట్ల 15లక్షలతో అభివృద్ధి పనులు..**

**-రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన**

**-ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్న యంత్రాంగం**

రేగొండ, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త





జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కొడవటంచలోని లక్ష్మీ నరసింహస్వామి ఆలయం మరో యాదాద్రిలా అభివృద్ధి చెందుతోంది. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రత్యేక దృష్టి సారించి 12 కోట్ల 15 లక్షల రూపాయలతో విస్తృత అభివృద్ధి పనులు చేపట్టారు. ఈ పనులకు శంకుస్థాపన ఆదివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా జరుగనుంది. సీఎం పర్యటన సందర్భంగా అధికారులు ఏర్పాట్లు ముమ్మరంగా చేస్తున్నారు. గర్భగుడి పునర్నిర్మాణం, పురవీధులు మొత్తం సీసీ రోడ్లు, షాపింగ్ కాంప్లెక్స్, ఆలయ ప్రాంగణం సీసీతో నిర్మాణం, వీఐపీలకు ప్రత్యేక అతిథి గృహం, అర్చకులకు సముదాయ గృహం వంటి సౌకర్యాలు అందు బాటులోకి వస్తున్నాయి. ముఖ్యమంత్రి శంకుస్థాపన వీఐపీ అతిథి గృహంలోనే జరుగనుంది. సకల సౌకర్యాలతో నూతన హంగులు, మహా మండపాలతో ఆలయం తీర్చిదిద్ద బడుతోంది. రేపు సీఎం రేవంత్ రెడ్డి కోడవటంచకుఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొడవటంచ లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేసి, అభివృద్ధి పనులను పరిశీలిస్తారు. ప్రత్యేక హెలిప్యాడ్ ద్వారా కోటంచకు చేరుకుని, కాన్వాయ్‌లో ఆలయానికి వస్తారు. అక్కడ వీఐపీ అతిథి గృహంలో శంకుస్థాపన చేస్తారు. ముమ్మరంగా ఏర్పాట్లు..



హెలిప్యాడ్ నుంచి కాన్వాయ్ వరకు అన్నీ రెడిసీఎం వస్తున్నందున హెలికాప్టర్ ల్యాండింగ్‌కు ప్రత్యేక స్థలం, ఆలయ పురవీధులు, పునర్నిర్మాణ ప్రాంగణాలు పూలమాలలతో అలంకరణ, వాహనాల పార్కింగ్ స్థలాలు, అతిథి గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి అవుతున్నాయి. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సిరిశెట్టి సంకిర్త్, ఇతర అధికారులు దగ్గర నుంచి పరిశీలిస్తున్నారు. దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఏర్పాట్లు పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి ఏర్పాట్లను, ఆలయ పునర్నిర్మాణ పనులను పరిశీలించారు. వారి వెంట ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేని సంపత్ రావు, కాంగ్రెస్ నాయకులు, జిల్లా అధికారులు ఉన్నారు.

# గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం పెద్దపీట

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు.**

**ఉత్సాహభరితంగా సాగిన నియోజకవర్గ సీఎం కప్ క్రీడలు.**

**క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి**

**ఆర్డీవో హరికృష్ణ**

చిట్యాల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :





గ్రామీణ క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందని, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సీఎం కప్ క్రీడోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని పిఎసిఎస్ మైదానంలో నియోజకవర్గం క్రీడలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై క్రీడలను ప్రారంభించారు. మునుపెన్నడూ లేని విధంగా నియోజకవర్గ స్థాయి దినోత్సవాలు మండల కేంద్రంలో నిర్వహించడంతో క్రీడాకారులతో గ్రామం పండగ వాతావరణాన్ని సంతరించుకుంది. క్రీడాకారులు అత్యధిక సంఖ్యలో హాజరై ఉత్సాహంగా తమ క్రీడా నైపుణ్యాన్ని చాటుకున్నారు. కబడ్డీ క్రీడను టాస్ వేసి క్రీడలను ఎమ్మెల్యే క్యాంట్ కు వెళ్లి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ గ్రామీణ స్థాయి క్రీడోత్స వాలకు ప్రోత్సహించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. క్రీడల వల్ల శరీర దారుఢ్యం తో పాటు మానసిక ఉల్లాసం అలబడుతుందని పేర్కొన్నారు. క్రీడాకారులు క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి, జాతీయస్థాయికి ఎదగాలని కోరారు. చదువుతోపాటు విద్యార్థులు క్రీడల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. హాస్టల్ విద్యార్థినీలకు ప్రభుత్వం కాస్మోటిక్ చార్జెస్ పెంచి, పౌష్టికాహారాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతోపాటు, క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ క్రీడలకు కో చైర్మన్ భూపాలపల్లి ఆర్డీవో హరిక్రృ జిల్లా డివైఎస్ఓ చిర్ర రఘు, ఎంఈఓ రఘుపతి, మార్కెట్ చైర్ పర్సన్ గుమ్మడి శ్రీదేవి, సర్పంచ్ తౌటం లక్ష్మి శ్రీ, ఎంపీడీవో జయశ్రీ ,తాసిల్దార్ షేక్ ఇమామ్ బాబా సబ్ ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య ఉపసర్పంచ్ బుర్ర వెంకటేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్లో తిరుపతి, జిల్లా కార్యదర్శి ముఖిరాల మధువంశీకృష్ణ, టౌన్ అధ్యక్షుడు గంగాధరి రవీందర్, సర్పంచులు నక్క భాస్కర్, ఎస్జీఎఫ్ సెక్రటరీ ఎల్ జె పా ల్, ఫిజికల్ డైరెక్టర్లు సూదం సాంబమూర్తి, గట్టి గొప్పుల సురేష్ కుమార్, తమ్మనవేని రాజయ్య, గుండెల్లి రాజయ్య, జి విజిత ,కే సరిత, బండి ప్రసాద్, నూకల లింగయ్య, గాజర్ల శ్రీనివాస్, స్వరూపారాణి, వెన్నెలప్రతాప్ , ఆనంద్, శ్రీనివాస్ రెడ్డి ,సమ్మయ్య, మమత, జ్యోతి, రమేష్ వార్డు సభ్యుడు తౌటమ్ నవీన్, కాంగ్రెస్ నాయకులు చిలుకల రాజ కొమురయ్య, దొడ్డి కిష్టయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్, మార్కండేయ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## మున్సిపల్ ఎన్నికలవేల అప్రమత్తంగా ఉండాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

వర్ధన్నపేట ఫిబ్రవరి 6 ప్రభాత వార్త

మున్సిపల్ ఎన్నికల వేల పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించడంలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట రైతు వేదికలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ మెటీరియల్ స్వీకరణ నుండి బాక్సుల సీలింగ్ వరకు ఏజెంట్ల సమక్షంలో నిబంధనల ప్రకారం జరగాలి. ప్రతి రెండు గంటలకు ఒకసారి పోలింగ్ శాతాన్ని టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్స్, బ్యాగులు, ఇంక్ ప్యాడ్‌లను అనుమతించ కూడదని ఓటర్ల కోసం మెడికల్ టీమ్స్, వీల్ చైర్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలోని పోస్టల్ బ్యాలెట్ కేంద్రాన్ని, ఎన్నికల సామగ్రిని కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీఓ సుమా, తహసీల్దార్ విజయ సాగర్, కమిషనర్ సుదీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు 100 మందికి పైగా ఉపాధి హామీ పనులు కల్పించాలి

**సీఈవో,( డిఆర్‌డిఓ) ఇంచార్జ్ రామ్ రెడ్డి**

గీసుగొండ ప్రభాతవార్త .



గీసుగొండ, సంగెం మండలాల ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లుకు జిల్లా పరిషత్ సీఈ ఓ (డిఆర్డిఓ) ఇంచార్జ్ గూడూరు రాంరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించినారు. ఈ సమావేశంలో ప్రస్తుతం ఉపాధి హామీ పథకంలో ప్రతి దినం (100) కు పైగా వేతన దారులను మోబిలైజేషన్ చేసి పనులకు హాజరయ్యేలా చూసి "నేషనల్ మాస్టర్ మేనేజ్మెంట్ సిస్టం "ద్వారా 100!! రెండు పూటల హాజరు నమోదు చేయాలని తెలిపారు. ఉపాధి పనులు కల్పించడంలో నిరక్ష్యం వహించవద్దని తెలిపారు. ఎవరైనా నిరక్ష్యం వహిస్తే ఎంపీడీవో రిపోర్ట్ చేయాలని తెలిపారు. ప్రతి దినం క్షేత్ర స్థాయిలో సిబ్బంది అందరు కలిసి ఉపాధి హామీ పనులు ముమ్మరంగా జరిగేలా చూడాలని తెలిపారు. పిబ్రవరి నెలాఖరులోగా లేబర్ బడ్జెట్ లో గల పని దినాలు పూర్తి అయ్యేలా పనులు జరిపించాలని తెలిపారు. త్వరలో ఎన్ ఎం ఎం ఎస్ ఆప్ ద్వారా అమలుకాబోయే ముఖ గుర్తింపును పంపటానికి అందరు సిద్ధంగా ఉండాలని తెలిపారు. అట్టి శిక్షణను డిస్ట్రిక్ట్ టెక్నికల్ సెల్ ఈ సి కిషోర్ ఇచ్చారు. ఈ సమావేశంలో అడిషనల్ డి ఆర్ డి ఓ శ్రీవాణి , గీసుగొండ ఎం పి డి ఓ కృష్ణ వేణి సంగెం ఎంపీడీవో రవీందర్ , గీసుగొండ ఎం పి ఓ శ్రీనివాస్ , సంగెం ఎం పి ఓ హర్షిత్ గీసుగొండ ఏ పి ఓ చంద్రకాంత్, సంగెం ఏ పీ ఓ గణేష్ రెండు మండలాల ఉపాధి హామీ సిబ్బంది ఈ సి లు, టి ఏ లు, క్లస్టర్ టి ఏ లు సుధాకర్, సురేష్ లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు హాజరైనారు. అదేవిధంగా రాబోవు వేసవి నీటి ఎద్దడిని ద్రుష్టియందు ఉంచుకొని తగు ముందస్తు చర్యలు తీసుకొనుటకు ఎ.ఇ, ఎం బి ఇంట్రా, గీసుగొండ కు తగు ఆదేశములు జారిచేసినారు.

## బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్ నేతలు



**బచ్చన్నపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**
బచ్చన్నపేట మండలంలోని ఇటికాలపల్లి గ్రామానికి చెందిన రావుల మల్లారెడ్డి సిద్దిపేట జిల్లా చేర్యాల మండలకేంద్రంలో ఉంటున్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మల్లారెడ్డి మునిసిపల్ ఎన్నికల సందర్భంగా ఆ పార్టీకి రాజీనామా చేసి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో తన అనుచరులతో చేరారు. ఎమ్మెల్యే పల్లా ఆధ్వర్యంలోనే అభివృద్ధి జరుగుతుందనే నమ్మకంతో గులాబీపార్టీలో చేరినట్లు తెలిపారు. ఈసందర్భంగా మల్లారెడ్డికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు దూడల కనుకయ్యగౌడ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. చేర్యాల మునిసిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థుల గెలుపుకు తాము పాటుపడుతామని వారు వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు ఈదులకంటి ప్రతాపరెడ్డి, పందిపెల్లి సిద్ధిరాంరెడ్డి, కొప్పురవు శ్రీనివాస్‌రెడ్డి, కొండి వెంకటరెడ్డి, ఆజీం, రాజనర్సు, చక్రపాణి, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీచేసిన వరంగల్ సీపీ



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**
రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు రికార్డు రూం, రిసెప్షన్ సెంటర్, స్టేషన్ రైటర్ రూం, ఇతర విభాగాలను తనిఖీచేసి, వాటిని తగిన విధంగా సంరక్షించ కోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలోని నేరాలరేటు, రోడ్డు ప్రమాదాలు, చోరీకేసులతో పాటు నమోదైన కేసుల పురోగతిపై సమీక్షించారు. ప్రధానంగా ప్రస్తుతం పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ గ్రామాల పరిసర ప్రాంతాలలో పెద్దపులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలను అప్రమత్తంచేసి ఎటువంటి ప్రాణనష్టం జరగకుండా అటవీశాఖ సిబ్బందితో సమన్వయం చేసుకొని తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో స్టేషన్‌ఘనపూర్ ఏసీపీ భీంశర్మ, సిఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ డి.నరేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు కల్నల్ చేయూత

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**



విద్యార్థులు క్రమశిక్షణ పట్టుదలతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆదిరెడ్డి అకాడమీ చైర్మన్ కల్నల్ డాక్టర్ సి.నరేందర్ రెడ్డి అభిప్రాయం వ్యక్తంచేశారు. బచ్చన్నపేట మండలంలోని దబ్బగుంటపల్లి ప్రాథమికోన్నత పాఠశాలకు కల్నల్ సహాయంతో నాలుగు లక్షల 50వేల రూపాయల విలువైన పది కంప్యూటర్లకు కరెంటు స్విచ్ బోర్డులు, పూర్తిస్థాయిలో విద్యుత్ కనెక్షన్, 2ఫ్యాన్లు, 8కంప్యూటర్లకు సరిపడ ఫర్నిచర్, ఫ్లోర్ మ్యాట్, కంప్యూటర్ గదికి రంగులు వేయించడం, 8 కంప్యూటర్ లు, లాప్టాప్ ల్యాబ్ సెక్యూరిటీ కొరకు సీసీ కెమెరాను కూడా అమర్చడం జరిగిందన్నారు. ల్యాబ్ సంరక్షణ కొరకు ఇన్సూరెన్స్‌ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు మెరుగైన కంప్యూటర్ విద్యను అందించాలని ఉద్దేశంతో కంప్యూటర్ ఇన్‌స్ట్రక్టర్‌ని కూడా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకట్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం అమీర్, గొట్టె కనకయ్య, దీక్షిత, మమత, విష్ణుకుమార్, సుధీర్‌రెడ్డి, శ్రీనివాస్, అమ్ము ఆదర్శ పాఠశాల కమిటి విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**తరిగొప్పుల, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**



ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి వ్యక్తి మృతి చెందిన ఘటన తరిగొప్పుల మండలపరిధిలోని బొంతగట్టు నాగారం గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ జి. శ్రీదేవి తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ఇరుమళ్ల బాబురాజు తన పశువులు గురువారం రాత్రి సమయంలో తప్పిపోయాయని వేరొకరి పక్క చేనులో వెతుకుతుండగా మొక్కజొన్న చేలులో అడవి పందులు నాశనం చేస్తున్నాయని సునావత్ రవి, జాటోత్ రెడ్యా, జక్కుల నర్సయ్య అనే వ్యక్తులు మొక్కజొన్నచేను చుట్టూ కరెంట్ షాక్ అమర్చగా అది గమనించని బాపు రాజు విద్యుత్‌షాక్ గురై మృతిచెందాడు. ఈఘటనపై మృతుడి సోదరుడు రవికుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు నిందితులపై శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సెల్ టవర్ ఎక్కి యువకుడు హల్‌చల్




**రఘునాథపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**
కుటుంబ కలహాలతో సెల్‌టవర్ ఎక్కి కిందదూకి ఆత్మహత్య చేసుకుంటానని యువకుడు బెదిరించిన సంఘటన రఘునాథపల్లి మండలకేంద్రంలోని వరంగల్-హైదరాబాద్ జాతీయ రహదారి పక్కన శుక్రవారం చోటు చేసుకుంది. కరీంనగర్ పట్టణంలోని ఖర్ఖాన గడ్డకు చెందిన సల్మాన్ జుబేల్ (34) కుటుంబ కలహాలతో తీవ్ర మనస్తాపానికి గురై మండలకేంద్రంలోని సెల్‌టవర్ ఎక్కి సుమారు గంటసేపు టవర్పైనే ఉన్నాడు. సెల్ టవర్‌పై నుండి కిందదూకి ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడంతో చుట్టుపక్కల ఉన్నవారు భయభ్రాంతులకు గురై వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం తెలుసుకున్న సిఐ ఎడవెల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ డి.నరేష్ పోలీస్ సిబ్బందితో ఘట స్థలానికి చేరుకొని యువకుడికి నచ్చజెప్పడంతో టవర్ దిగాడు. దీంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం అతడిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఇతనికి భార్య, కుమారుడు ఉన్నారని, గత మూడు సంవత్సరాల నుండి తనను కుటుంబసభ్యులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేయడంతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యయత్నానికి పాల్పడదానికి సిద్ధపడినట్లు సల్మాన్ జుబేల్ తెలిపాడన్నారు.

## హైనా దాడిలో గేదె దూడ మృతి



**రఘునాథపల్లి, ఫిబ్రవరి 6 ప్రభాతవార్త :**
హైనా దాడిలో గేదె దూడ మృతి చెందిన సంఘటన రఘునాథపల్లి మండలంలోని లక్ష్మీతండ గ్రామ పంచాయతీ పరిధిలోని రామచంద్రగూడెంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. మేకల కరుణాకర్‌కు చెందిన గేదె దూడెను తన వ్యవసాయ బోరువద్ద కొట్టంలో కట్టివేయగా హైనా దాడి చేసి చంపేసింది. గేదె దూడపై జరిగిన దాడి హైనా చేసినట్లుగా అటవీశాఖ అధికారులు నిర్ధారణ చేసి ధ్రువీకరించారు.

## సొసైటీ పరిధిలో రైతులకు యూరియా అందించాలి

**మునగాల, ఫిబ్రవరి 6, ప్రభాతవార్త**
:సొసైటీ పరిధిలోని రైతులకు యూరియా అందించాలని ఇతర గ్రామాల రైతులకు సొసైటీ నుంచి యూరియాను ఇచ్చేది లేకుండా చేయాలని తెలంగాణ రైతు సంఘం ఉపాధ్యక్షులు బుర్రి శ్రీ రాములు డిమాండ్ చేశారు.శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశం చందా చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆన్లైన్లో యూరియా బుక్ చేసుకున్న సొసైటీ పరిధిలో రైతులకు కాకుండా ఇతర గ్రామాల రైతులకు యూరియాని అందించడంతో స్థానికంగా సొసైటీ పరిధిలో ఉన్న రైతులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. మొబైల్ యాప్ పై అవగాహన లేని రైతులు యూరియా దక్కని పరిస్థితి ఏర్పడిందన్నారు.లేనిచో పాత పద్ధతినైనా అమలు చేయాలని ఇతర గ్రామాలకు సొసైటీ నుంచి యూరియా ఇచ్చేది లేకుండా చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే స్పందించి సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు యూరియాను అందే విధంగా చూడాలని కోరినారు.

## రంగంబంజర్‌లో ఉచిత పశువైద్య శిబిరం



**తల్లాడ, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త**
మండల పరిధిలోని రంగంబంజర్ గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని శుక్రవారం సర్పంచ్ దేవరపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ శిబిరంలో పశువైద్యాధికారి డాక్టర్ ఎండి. అనస్ పశువులకు వైద్య చికిత్సలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు కృష్ణవేణి, ఆర్. లక్ష్మణ రావు, డి. వెంకటేశ్వర్లు, జి. రమేష్, గోపాలమిత్ర సూపర్‌వైజర్ శివ కృష్ణ పాల్గొన్నారు.

## పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

### తాను కూడా అభివృద్ధికి సహకరిస్తా: ఎంపిడిఓ శ్రీధర్ రాజు





**తల్లాడ, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త**
ప్రభుత్వ పాఠశాలలకు ధీటుగా గ్రామస్తులు అందిస్తున్న చేయూత పలువురికి స్ఫూర్తిదాయకమని ఎంపిడిఓ శ్రీధర్ రాజు కొనియాడారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లవరం ప్రాథమిక పాఠశాలలో పలువురు పాఠశాలకు కంప్యూటర్, ప్రింటర్, రిఫ్రిజిరేటర్, టై, బెల్టులు పాఠశాల అభివృద్ధికి నిధులు సమకూర్చడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు దాతలు ఇచ్చిన వాటిని వారి చేతనే ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం పి. హరిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిడిఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు గ్రామస్తులు అందిస్తున్న సహకారం వెలకట్టలేనిదని, తాను కూడా తన పరిధిలో సహకరించడంతో పాటు పదవీ విరమణ పొందినా కూడా తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు సమకూర్చడం అభినందనీయం అని, ఉపాధ్యాయులు కూడా తాము చదివిన చదువును విద్యార్థులకు పంచి, వారిని ప్రయోజకులను చేసినప్పుడే ప్రయోజనం ఉంటుందనే విషయాన్ని గ్రహించాలని ఎంపిడిఓ కోరారు. ఈ సందర్భంగా దాతలైన సర్పంచ్ కటికి కిరణ్‌కుమార్, కటికి వెంకయ్య నాయుడు, కటికి శ్రీనివాసరావు, గుడిపల్లి భిక్షం, కృష్ణయ్య, ఐనాల రామలింగేశ్వరరావు, కర్నాటి లక్ష్మారెడ్డి, మేడి అప్పారావు, దారావతు రాములు, కృష్ణయ్య, షేక్ యాకుబ్, జానిమియా, లాల్, షేక్ హుస్సేన్‌లను అభినందించారు. కార్యక్రమంలో ఎంపిఓ ఏసుగు సురేష్‌బాబు, ఎంఈఓ ఎన్.దామోదర ప్రసాద్, తల్లాడ ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఎర్రి నరసింహారావు, ఐనాల రామలింగేశ్వరరావు, గాదె నరసింహారావు, ఏఈ మేడి అప్పారావు, పిఆర్‌టియూ కార్యదర్శి అద్దంకి గోపాలకృష్ణ, తల్లాడ హెచ్ఎం పి. శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్‌రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

## 12న జరిగే సమ్మెను విజయవంతం చేయండి

**తల్లాడ, ఫిబ్రవరి 06, ప్రభాతవార్త**



ఈ నెల 12వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి తూము విష్ణువర్ధన్ కోరారు. తల్లాడలో కార్మికుల చేత పోస్టర్‌ను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం ఉన్న చట్టాలను కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచిందని వెంటనే వాటిని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తెనపల్లి నరేష్, భవాని, ఇబ్రహీం, రమేష్, నర్సింహారావు, ఎల్లారావు, కిషోర్ పాల్గొన్నారు.